

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం 26-09-2026 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 163 రూ॥ 6.00














చీఫ్ ఎడిటర్

కట్టా రాఘవేందర్ రావు

9063524136, 9908658888


# హస్తం సర్కారుకు విద్యుత్ సెగ!








## • పవర్ ప్లాంట్లపై పొలిటికల్ ఫైట్!

## • పవర్‌లెస్‌గా మారుతున్న ప్లాంట్లు.. గ్రిడ్‌పై తీవ్ర ఒత్తిడి!

- అన్నదాతకు కరెంట్ కన్నీళ్లు..
- తెలంగాణలో మళ్లీ 'కరెంట్' మంటలు..
- విద్యుత్ ప్లాంట్ల మూత
- ఎండిపోతున్న పంటలు
- రైతుల్లో వెల్లువెత్తుతున్న ఆగ్రహం
- గ్రిడ్‌ను ముంచుతున్న ప్రణాళికా రాహిత్యం!
- నాసిరకం బొగ్గు ... జెన్‌కోకు వేల కోట్ల నష్టం..
- ఇందుకు ఎవరు బాధ్యులు?
- ఉచిత విద్యుత్ ముచ్చట.. క్షేత్రస్థాయిలో కరెంట్ కష్టాల జాతర!
- ఎన్నికల హామీలకు, క్షేత్రస్థాయి వాస్తవాలకు నడుమ నలిగిపోతున్న రైతు!

**హైదరాబాద్, నేటిధాత్రి:**

తెలంగాణలో విద్యుత్ సరఫరా అంశం మరోమారు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. రాష్ట్రంలోని కీలక థర్మల్ పవర్ స్టేషన్లలో తలెత్తిన సంక్షోభం, అప్రకటిత విద్యుత్ కోతలు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య సవాల్–ప్రతిసవాళ్లకు దారితీశాయి. 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ప్రభుత్వం చెపుతుంటే, రైతులకు కనీసం 6 గంటలు కూడా కరెంట్‌రావడం లేదని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో థర్మల్ ప్లాంట్ల పరిశీలనకు బీఆర్ఎస్ ఏకంగా ఆరు ప్రత్యేక బఅందాలను రంగంలోకి దించడం రాష్ట్రంలో పొలిటికల్ హీట్‌ను ఒక్కసారిగా పెంచింది. రాష్ట్రంలో రోజువారీ విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతున్నప్పటికీ, దానికి తగ్గట్టుగా ఉత్పత్తి జరగకపోవడమే ప్రస్తుత ఇబ్బందులకు ప్రధాన కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలోని కీలక థర్మల్ పవర్ స్టేషన్లలో బగ్గు కొరత తీవ్రంగా వేధి స్తోంది. నిల్వలు లేకపోవడం వల్ల ఇప్పటికే దాదాపు 5 పవర్ ప్లాంట్ స్టేషన్లు పూర్తిగా మూతప డ్డాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. విద్యుత్ రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేకపోతోందని, దీనివల్ల ఉత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ డిమాండ్‌కు సరిపడా విద్యుత్ అందడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అందుబాటులో ఉన్న బగ్గులో కూడా థర్డ్ గ్రేడ్ (నాణ్యత లేని) బొగ్గును సరఫరా చేయడం వల్ల ప్లాంట్లపై అదనపు ఆర్థిక భారం పడుతోందనే ఆరోపణలువస్తున్నాయి.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు (కేటీఆర్) కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 2023లో కేసీఆర్ ప్రభుత్వం దిగిపోయేనాటికి తెలంగాణను 19,000 మెగా వాట్ల మిగులు విద్యుత్ సామర్థ్యంతో అప్పగించామని ఆయన గుర్తుచేశారు. "ఇది ఎల్‌నినో ఎఫెక్ట్ కాదు, కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనం. సింగరేణి కాలరీస్‌లో దాదాపు 40 లక్షల మె ట్రిక్ టన్నుల బొగ్గు మాయమైంది. ఇందులో రూ. 1,600 కోట్ల భారీ కుంభకోణం జరిగింది. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినా స్పందన లేదు. క్షేత్రస్థాయి వాస్తవాలను తేల్చేందుకే మా పార్టీ తరపున ఆరు 'ఫ్యాక్ట్ ఫైండింగ్' కమిటీలను థర్మల్ ప్లాంట్లకు, సింగరేణి హెడ్‌క్వార్టర్స్‌కు పంపుతున్నాం." అంటూ ఆయన పేర్కొన్నారు. మరోవైపు మాజీ మంత్రి హరీష్ రావు కూడా కరెంట్ లాగ్ బుక్కులను బహిర్గతం చేయాలని, నిజంగా 24 గంటలు ఇస్తుంటే ప్రభుత్వం ఎం దుకు భయపడుతోందని ప్రశ్నించారు. బిజెపి ఎంపి ఈటల రాజేందర్ సైతం రైతులకు 8 గంటల విద్యుత్ కూడా సరిగ్గా అందడం లేదని మండిపడ్డారు.

### ప్రభుత్వం కౌంటర్: ముందస్తు ప్రణాళికలు సిద్ధం

ప్రతిపక్షాల విమర్శలపై అధికార కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా స్పందించాయి. గత ప్రభుత్వ హ యాంలో జరిగిన విద్యుత్ బకాయిలు, ప్లాంట్ల అసంపూర్తి పనుల వల్లే కొన్ని సాంకేతిక ఇబ్బందులు వస్తున్నాయని సమర్థించుకుంటున్నాయి. పెరిగిన అవసరాలకు అనుగుణంగా ప్రజలకు మరియు పారిశ్రామిక రంగానికి ఎలాంటి విద్యుత్ కొరత రాకుండా ముందస్తు ప్రణాళికతో అదనపు విద్యుత్ కొనుగోలు చేయాలని ప్రభుత్వం డిస్కంలను ఆదేశించింది. డిస్కంలు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలు మరియు బొగ్గు సరఫరా విభాగాల మధ్య నిరంతర సమన్వయం ఉండేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులు ఉన్నత స్థాయి సమీక్షలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ అందించడం అత్యంత కీలకం. రాజకీయ ఆరోపణలు, సవాళ్లు ఎలా ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో రైతులకు, సామాన్య ప్రజలకు విద్యుత్ కోతల వల్ల ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పవర్ ప్లాంట్లలో బగ్గు నిల్వలను త్వరితగతిన పునరుద్ధరించి, సాంకేతిక లోపాలను సరిదిద్దకపోతే రాబోయే రోజుల్లో విద్యుత్ సంక్షోభం మరింత ముదిరే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### బొగ్గు కొరత, ప్లాంట్ల మూసివేత

రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం రోజురోజుకూ ముదురుతోంది. ఒకవైపు ఎల్‌నినో ప్రభావం మరి యు తీవ్ర ఉక్కపోతతో రాష్ట్రంలో కరెంట్ డిమాండ్ విపరీతంగా పెరుగుతుంటే, మరోవైపు దానికి తగ్గట్టుగా ఉత్పత్తి చేయాల్సిన థర్మల్ పవర్ ప్లాంట్లు బొగ్గు కొరతతో కుదేలవుతున్నాయి. కేవలం గత వారం రోజుల్లోనే రాష్ట్రంలోని మూడు ప్రధాన థర్మల్ విద్యుత్ కేంద్రాలు, రెండు హైడల్ (జల) విద్యుత్ యూనిట్లలో ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోవడం ఆందోళన కలిగిస్తోంది. నాణ్యమైన బగ్గు నిల్వలు అడుగంటడం మరియు సాంకేతిక లోపాల వల్లే ఈ ప్లాంట్ల మూసివేత జరుగుతోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 4,000 మె గావాట్ల సామర్థ్యం కలిగిన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రస్తుతం బగ్గు కొరతతో విలవిలలాడుతోంది. సింగరేణి నుంచి వస్తున్న నాసిరకం (జి–13, జి–14) బగ్గును వాడటం వల్ల ప్లాంట్లోని రెండు కీలక యూనిట్లలో సాంకేతిక సమస్యలు తలెత్తి ఉ త్పత్తి ఆగిపోయింది. 4,000 మెగా వాట్ల ఉత్పత్తి చేయాల్సిన ఈ ప్లాంట్, ప్రస్తుతం కేవలం 400 మెగావాట్లకు పరిమితమైందని క్షేత్రస్థాయి నివేదికలు చెబుతున్నాయి. కేవలం యాదాద్రి మాత్రమే కాదు, రాష్ట్రంలోని ఇతర ప్రధాన ప్లాంట్ల పరిస్థితి కూడా దయనీయంగా మారింది. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్) లోని 270 మెగావాట్ల సామర్థ్యం గల ఒక యూనిట్ మెయింటెనెన్స్ మరియు బగ్గు నిల్వలు లేకపూర్తిగా మూతపడింది. మణుగూరు, పాల్వంచ (కేటీపీఎస్) తో పాటు భూపాలపల్లి ఓపెన్ కాస్ట్ మైన్స్‌లో బగ్గు ఉత్పత్తి పడిపోవడం వల్ల అక్కడి థర్మల్ ప్లాంట్లలోనూ విద్యుత్ ఉత్పత్తికి తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది.

ప్లాంట్ల మూసివేత వ్యవహారం బీఆర్ఎస్, కాంగ్రెస్ల మధ్య తీవ్ర రాజకీయ యుద్ధానికి దారితీసింది. సింగరేణి కాలరీస్ (ఎస్సీసీఎల్) నుంచి అత్యంత నాణ్యమైన బగ్గును ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ, తెలంగాణ ప్లాంట్లకు మాత్రం నాసిరకం బగ్గు ఇస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. జెన్‌కోకు సింగరేణి సంస్థ దాదాపు రూ. 52,000 కోట్ల బకాయిలు ఉండటం వల్లే ఈ దుస్థితి వచ్చిందని, వాస్తవాలు తేల్చడానికి పవర్ ప్లాంట్ల వద్ద ఆందోళనలు చేపట్టామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో అధికారులు కీలక విషయాలు వెల్లడించారు. యాదాద్రి ప్లాంట్ కేవలం 'జి9 గ్రేడ్' బొగ్గుతో మాత్రమే నడిచే సాంకేతికతతో నిర్మించారని, కానీ ఆ గ్రేడ్ బొగ్గు సింగరేణిలో లభించదనే విషయాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోంది. రాజకీయ ప్రయోజనాల కోసం బొగ్గు గనులకు దూరంగా ప్లాంట్ కట్టడం వల్లే రవాణా భారం రూ. 40,000 కోట్లకు చేరిందని ప్రభుత్వం స్పష్టం చేసింది. పరిస్థితి తీవ్రతను గమనించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎనర్జీ డిపార్ట్‌మెంట్‌కు కీలక ఆదేశాలు జారీ చేశారు. సింగరేణిపైనే ఆధారపడకుండా మహానది కోల్‌ఫీల్డ్స్, కోల్ ఇండియా సంస్థల నుండి అత్యవసరంగా క్వాలిటీ బొగ్గును దిగుమతి చేసుకోవాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దసరా పండుగ లోపు యాదాద్రి ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడిపించి, రాష్ట్రంలో అప్రకటిత కరెంట్ కోతలకు అడ్డుకట్ట వేయాలని అధికారులను ఆదేశించారు.

### నిర్వహణ లోపం

తెలంగాణలో ప్రస్తుతం తలెత్తిన తీవ్ర విద్యుత్ కొరతకు కేవలం బగ్గు కొరతో, వాతావరణ మా ర్పులో కారణం కాదని, ప్రభుత్వ యంత్రాంగం యొక్క ముందస్తు ప్రణాళికా లోపం మరియు నిర్వహణ వైఫల్యాలే ప్రధాన కారణమంటూ ప్రతిపక్షాలు, పరిశ్రమల వర్గాలు వేలెత్తి చూపుతున్నాయి. సాంకేతిక నిపుణులు చెబుతున్న కారణాలీవిధంగా వున్నాయి. రాష్ట్రంలో దాదాపు 19,500 మెగావాట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం అందుబాటులో ఉన్నప్పటికీ, థర్మల్ ప్లాంట్లలో కేవ లం 44 శాతం సామర్థ్యాన్ని మాత్రమే వినియోగించుకుంటున్నారు. మిగిలిన 56 శాతం ప్లాంట్లను సకాలంలో బొగ్గు సేకరించలేక, నిర్వహణ లోపాలతో ఖాళీగా ఉంచేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీశైలం (యూనిట్–4), నాగార్జునసాగర్ (యూనిట్–3), మరియు నిజాంసాగర్ వంటి జలవిద్యుత్ ప్లాంట్లతో పాటు ప్రధాన థర్మల్ కేంద్రాల్లోని యూనిట్లు ఒకదాని తర్వాత ఒకటి వరుసగా సాంకేతిక లోపాలతో మూతపడుతున్నాయి. డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుకుంటున్నతరుణంలో ఇలాంటి ప్లాంట్ల షట్‌డౌన్లను నివారించడంలో జెన్‌కో విఫలమైందనే ఆరోపణలు ఉ న్నాయి. సబ్‌స్టేషన్లలో వోల్టేజ్ రెగ్యులేటర్లు, రెక్టిఫైయర్లు, ఫిల్టర్లు వంటి కీలక విడిభాగాలకు సకాలంలో మరమ్మతులు చేయకపోవడం వల్ల పవర్ గ్రిడ్ స్థిరత్వం దెబ్బతింటోంది. దీనివల్ల పరిశ్ర మలకు అప్రకటిత కరెంట్ కోతలు విధించాల్సి వస్తోందని అధికారులు అంతర్గతంగా అంగీకరి స్తున్నారు. సొంత ప్లాంట్లలో ఉత్పత్తిని పెంచేలా ముందస్తు చర్యలు తీసుకోకుండా, పవర్ ఎక్స్ఛేంజ్ నుండి యూనిట్లకు భారీగా నిధులు వెచ్చించి అత్యధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేస్తున్నారు. ఇది డిస్కంలపై మరియు రాష్ట్ర ఖజానాపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతోంది. ఈ అప్రకటిత విద్యుత్ కోతల ప్రభావం పరిశ్రమలపై తీవ్రంగా పడింది. బాయిలర్ ఆధారిత మరియు ప్లాస్టిక్ పరిశ్రమలలో యంత్రాలు దెబ్బతిని ముడిసరుకు వఅథా అవుతోందని పారిశ్రామికవేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నాణ్యతలేని బొగ్గు

తెలంగాణలోని థర్మల్ పవర్ ప్లాంట్లు కేవలం బొగ్గు కొరతతోనే కాకుండా, సరఫరా అవుతున్న బొగ్గు నాణ్యత లేకపోవడం వల్ల తీవ్ర సాంకేతిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. సింగరేణి కాలరీస్ నుండి అందుతున్న నాసిరకం బొగ్గు కారణంగా పవర్ ప్లాంట్ల సామర్థ్యం దెబ్బతినడమే కాక, భారీగా ప్రజాధనం వఅథా అవుతోందని గణాంకాలు చెపుతున్నాయి. జెన్‌కో) థర్మల్ ప్లాంట్లకు నిబంధనల ప్రకారం అందాల్సిన నిర్దేశిత గ్రేడ్ బగ్గు కాకుండా అత్యంత తక్కువ క్యాలరీల బొగ్గు రావడం వల్ల రూ. 2,900 కోట్ల మేర విద్యుత్ ఉత్పత్తి నష్టం వాటిల్లిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అత్యంత ప్రతిష్టాత్మకమైన యాదాద్రి పవర్ ప్లాంట్ (వైటీపీఎస్) సజావుగా నడవడానికి 'జి–9' గ్రేడ్ బొగ్గు అత్యంత అవసరం. అయితే సింగరేణి వద్ద ఈ గ్రేడ్ బగ్గును ఉత్పత్తి చేసే బ్లాకులు ప్రస్తుతం లేకపోవడంతో, ప్లాంట్ పూర్తి స్థాయి సామర్థ్యంతో నడవలేకపోతోంది. క్వాలిటీ లేని బొగ్గును వాడటం వల్ల ప్లాంట్లలోని బాయిలర్ విడిభాగాలు దెబ్బతింటున్నాయి. బూడిద శాతం పెరిగిపోవడంతో ప్లాంట్లు పూర్తి లోడ్‌తో నడవలేక పీఎల్ఎఫ్ పడిపోతోంది. సింగరేణి సంస్థ తెలంగాణ ప్లాంట్లకు నాసిరకం బొగ్గు ఇస్తూ, ఇతర రాష్ట్రాల విద్యుత్ సంస్థలకు మా త్రం నాణ్యమైన బగ్గును తరలిస్తోందనే ఆరోపణలను జెన్‌కో గతంలోనే లేవనెత్తింది. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థకు జెన్‌కో ద్వారా దాదాపు రూ. 52,000 కోట్ల బకాయిలు పెట్టడం వల్లే వారు నాణ్యమైన బగ్గును సరఫరా చేయడం లేదని, విద్యుత్ రంగాన్ని అస్తవ్యస్తం చేశారని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిలో బొగ్గు లభ్యతను సరిగ్గా అంచనా వేయకుండా, రాజకీయ ప్రయోజనాల కోసం పిట్‌హెడ్ (బొగ్గు గనులు)కు దూ రంగా యాదాద్రి ప్లాంట్‌ను కట్టడం వల్లే రవాణా భారం రూ. 40,000 కోట్లకు చేరిందని ప్రభుత్వం ఎదురుదాడి చేస్తోంది. పరిస్థితి చక్కదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకిదిగారు. సింగరేణిపైనే ఆధారపడకుండా, క్వాలిటీ బొగ్గు కోసం మహానది కోల్‌ఫీల్డ్స్ (ఎంసీఎల్),కోల్ ఇండియా సంస్థల నుండి అత్యవసరంగా బొగ్గును సేకరించి దసరా లోపు ప్లాంట్లను పూర్తి సామర్థ్యానికి తీసుకురావాలని ఆదేశించారు.

### రైతుల కష్టాలు

రాష్ట్రంలో పవర్ ప్లాంట్ల మూసివేత, బొగ్గు కొరతపై నాయకులు చేస్తున్న రాజకీయ సవాళ్లు, ప్రతిసవాళ్లు ఎలా ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం రైతాంగం తీవ్ర విద్యుత్ సంక్షోభాన్ని అనుభవిస్తోంది. వానాకాలం పంటలు చేతికి వచ్చే కీలకమైన తరుణంలో అప్రకటిత కరెంట్ కోతలు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు అన్నదాతల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. 24 గంటల ఉచిత విద్యుత్‌మాట దేవుడెరుగు.. కనీసం పంటలు తడుపుకోవడానికి పగటిపూట 6 నుండి 8 గంటల నిరంతర కరెంట్ కూడా అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి పొట్ట దశకు వచ్చేసమయంలో నీరు అత్యంత అవసరం. ఈ సమయంలో కరెంట్ కోతల వల్ల మోటార్లు నడవక, చెరువులు, బావుల్లో నీరున్నా పొలాలకు పారించలేక పంటలు కళ్లముందే ఎండిపోతున్నాయి. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు తీ వ్రమైన 'లో–వోల్టేజ్' సమస్య వల్ల కరెంట్ రాగానే స్టార్టర్లు పేలిపోవడం, బావుల్లోని మోటార్లు కాలిపోవడం నిత్యకఅత్యంగా మారింది. ఒక్కో మోటార్ వైండింగ్‌కు రూ. 3,000 నుండి రూ. 5,000 వరకు అదనపు ఖర్చు అవుతుండటంతో రైతులు అప్పులపాలవుతున్నారు. పగటిపూట కరెంట్ సరిగ్గా ఇవ్వకపోవడంతో, అర్ధరాత్రి వేళల్లో ఇచ్చే 3 లేదా 4 గంటల కరెంట్ కోసం రైతులు నిద్రలు మానుకుని పొలాల బాట పడుతున్నారు. చీకట్లో పాములు, తేళ్లు వంటి విషకీటకాలకాటుకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు గ్రామీణ ప్రాంతాల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. విద్యుత్ సరఫరా సరిగ్గా లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. ఉమ్మడి నల్గొండ, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో రై తులు స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్లను ముట్టడిస్తున్నారు. నాణ్యమైన 24 గంటల విద్యుత్ ఇవ్వాలంటూ కాలిపోయిన మోటార్లతో రోడ్లపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. అధికారుల చుట్టూ తిరిగినా 'పైనుంచే లోడ్ షెడ్డింగ్ ఉందనే' సమాధానం వస్తోందని రైతులు మండిపడుతున్నారు.

బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ రంగాన్ని అస్తవ్యస్తం చేశారని కాంగ్రెస్ అంటుంటే, కాంగ్రెస్ చేతగానితనం వల్లే ఈ కరెంట్ కష్టాలని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ రాజకీయ పోరాటంలో అటు పాలకులకు, ఇటు ప్రతిపక్షాలకు క్షేత్రస్థాయిలో పంటలు ఎండిపోతున్న రైతుల ఆవేదన పట్టడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి, బహిరంగ మార్కెట్ నుండి అయినా విద్యుత్ కొనుగోలు చేసి రైతులకు నాణ్యమైన కరెంట్ అందించకపోతే ఈ వానాకాలం సీజన్ పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది.

### కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతికూల ప్రభావం

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న విద్యుత్ సంక్షోభం, అప్రకటిత కరెంట్ కోతలు అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై రాజకీయంగా మరియు పరిపాలనాపరంగా తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ అంశం ప్రతిపక్షాలకు బలమైన ఆయుధంగా మారడమే కాకుండా, ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరగడానికి కారణమవుతోంది. ఎన్నికల హామీల ప్రకారం 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, ప్రస్తుతం కనీసం 6 గంటలు కూడా నిరంతరాయంగా ఇవ్వలేకపోతోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంటలు ఎండిపోతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా సబ్‌స్టేషన్ల ముట్టడి, రాస్తారోకోలు ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా మారాయి. గఅహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నప్పటికీ, తరచూ కరెంట్ కోతలు (పవర్ కట్స్) విధిస్తుండటంతో సామాన్య ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. ఈ సంక్షోభాన్ని క్యాష్ చేసుకునేందుకు ప్రతిపక్ష బిఆర్ఎస్‌ఏకంగా ఆరు 'ఫ్యాక్ట్ ఫైండింగ్' కమిటీలను ఏర్పాటు చేసి థర్మల్ ప్లాంట్లు, సింగరేణి కార్యాలయాల సందర్శనకు పంపింది. ఇది ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి దోహదం చేయగలదు. సింగరేణిలో బగ్గు మాయమైందని, ఇందులో రూ. 1600 కోట్ల కుంభకోణం దాగివుందంటూ బీఆర్ ఎస్ చేస్తున్న ఆరోపణలు ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి. గత ప్రభుత్వంపై సాకులు చెప్పడం ఆపి, రైతులకు తక్షణమే కరెంట్ ఇవ్వాలంటూ బీజేపీ కూడా క్షేత్రస్థాయి ఆందోళనలకు పిలుపునిచ్చింది. సొంత ప్లాంట్లలో బగ్గు కొరత వల్ల ఉత్పత్తి పడిపోవడంతో, గ్రిడ్ కుప్పకూలకుండా చూసేందుకు ప్రభుత్వం 'పవర్ ఎక్స్ఛేంజ్' నుండి అత్యధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేస్తోంది. ఇది ఇప్పటికే అప్పుల్లో ఉన్న రాష్ట్ర ఖజా నాపై మరియు డిస్కంలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతోంది. విద్యుత్ రంగాన్ని నిర్వహించడంలో విద్యుత్ శాఖ మరియు సింగరేణి కాలరీస్ మధ్య సమన్వయ లోపం ఉందనే విమర్శలు ప్రభుత్వ పరిపాలనా సామర్థ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రభుత్వం అధికారికంగా కరెంట్ కోత లు లేవని సమర్థించుకుంటున్నా, కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు సైతం (ఉదాహరణకు నారాయణ్‌ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి) క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, ఇది ప్రతిపక్షాలకు ఆయుధంగా మారిందని బహిరంగంగానే అంగీకరించడం ప్రభుత్వానికి మరింత రక్షణ లేని పరిస్థితిని కల్పించింది.

మొత్తంగా చూస్తే, ఈ విద్యుత్ సంక్షోభాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత త్వరగా అదుపులోకి తెస్తే అంత మంచిది. ముఖ్యంగా దసరా పండుగ లోపు ప్లాంట్లను పూర్తి సామర్థ్యానికి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో.. రాబోయే రోజుల్లో కరెంట్ సరఫరా మెరుగుపడకపోతే, అది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ప్రభావం చూపే అవకా శం ఉంది




# నేటిధాత్రి
22ND ANNIVERSARY
తెలుగు వార్త పత్రిక





శనివారం 26-09-2026 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 163 రూ॥ 6.00




## ఖైరతాబాద్ మహాగణపతికి ఘనమైన వీడ్కోలు

### భక్తజన సందోహం.. జయజయధ్వానాల మధ్య నిమజ్జనం

- 69 అడుగుల పంచముఖ సంకటహర మహాగణపతి
- సాంకేతిక కారణాలతో ఆలస్యంగా ప్రారంభమైన శోభాయాత్ర
- హుస్సేన్‌సాగర్ వైపు కదిలిన మహాగణపతి
- ఎన్టీఆర్ మార్గ్‌లో పోటెత్తిన భక్తజనం
- డప్పు చప్పుళ్లు.. భక్తుల జయజయధ్వానాలతో మార్మోగిన పరిసరాలు
- భారీ క్రేన్లతో నిమజ్జన ప్రక్రియ పూర్తి
- ప్రశాంతంగా ముగిసిన మహాగణపతి నిమజ్జనం అంగరంగ వైభవంగా శోభాయాత్ర

# గంగమ్మ ఒడికి బడా గణేశుడు!









హైదరాబాద్, నేటిధాత్రి:

హైదరాబాద్ నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ఖైరతాబాద్ బడా గణేశుడికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తులో పంచముఖ సంకటహర మహాగణపతి రూపంలో కొలువుదీరిన గణనాథుడు శుక్రవారం హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం అయ్యాడు. పదకొండు రోజులపాటు భక్తుల పూజలందుకున్న మహాగణపతికి వేలాది మంది భక్తులు జయజయధ్వానాల మధ్య వీడ్కోలు పలికారు. ఎన్టీఆర్ మార్గ్‌లోని క్రేన్ వద్ద భారీ క్రేన్ల సాయంతో నిమజ్జన ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు.

### సాంకేతిక సమస్యతో ఆలస్యం

మహాగణపతి శోభాయాత్ర ఉదయం ప్రారంభం కావాల్సి ఉండగా భారీ క్రేన్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో సుమారు మూడు గంటలపాటు ఆలస్యమైంది. హైడ్రాలిక్ క్రేన్‌లో పైపు దెబ్బతినడంతో వెల్డింగ్, మరమ్మతు పనులు చేపట్టారు. సమస్యను పరిష్కరించిన అనంతరం 69 అడుగుల విగ్రహాన్ని ప్రత్యేక టస్కర్ వాహనంపైకి చేర్చి శోభాయాత్రను ప్రారంభించారు.

### భక్తుల నడుమ మహా శోభాయాత్ర

ఖైరతాబాద్ నుంచి ప్రారంభమైన శోభాయాత్ర రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ భవన్, ఇక్బాల్ మినార్, తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా ఎన్టీఆర్ మార్గ్ వైపు సాగింది. మార్గమంతా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. డప్పు చప్పుళ్లు, భక్తుల నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. ట్యాంక్‌బండ్, హుస్సేన్‌సాగర్ పరిసరాలు గణనాథుడి తుది దర్శనం కోసం వచ్చిన భక్తులతో కిక్కిరిసిపోయాయి.

### క్రేన్ సాయంతో నిమజ్జనం

శోభాయాత్ర ముగింపు అనంతరం ఎన్టీఆర్ మార్గ్‌లోని నిమజ్జన కేంద్రానికి మహాగణపతి చేరుకున్నాడు. భారీ క్రేన్ సాయంతో విగ్రహాన్ని హుస్సేన్‌సాగర్‌లోకి తరలించారు. మధ్యాహ్నం సమయంలో నిమజ్జన ప్రక్రియ పూర్తయింది. గణనాథుడు గంగమ్మ ఒడికి చేరే సమయంలో 'బై బై గణేశా' అంటూ భక్తులు భావోద్వేగంతో వీడ్కోలు పలికారు.

### ప్రత్యేక ఆకర్షణగా పంచముఖ మహాగణపతి

ఈ ఏడాది ఖైరతాబాద్ బడా గణేశుడిని 69 అడుగుల ఎత్తులో పంచముఖ సంకటహర మహాగణపతి రూపంలో తీర్చిదిద్దారు. వినాయక చవితి నుంచి పదకొండు రోజులపాటు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఖైరతాబాద్ గణేశుడి దర్శనానికి లక్షలాది మంది భక్తులు వచ్చినట్లు నిర్వాహకులు, అధికారులు అంచనా వేశారు.

### భారీ భద్రత.. పటిష్ఠ ఏర్పాట్లు

నిమజ్జనోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రధాన శోభాయాత్ర మార్గాల్లో బందోబస్తు ఏర్పాటు చేయడంతోపాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. హుస్సేన్‌సాగర్, ట్యాంక్‌బండ్ పరిసరాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు రక్షణ బృందాలు, ఈతగాళ్లు, పడవలను కూడా సిద్ధంగా ఉంచారు.

### వేలాది విగ్రహాలతో భాగ్యనగరం సందడి

ఖైరతాబాద్ బడా గణేశుడితో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది గణనాథులు నిమజ్జనానికి తరలివచ్చారు. ప్రధాన రహదారులు, నిమజ్జన కేంద్రాల వద్ద భక్తుల సందడి నెలకొంది. గణేశ్ నిమజ్జనోత్సవం సందర్భంగా నగరవ్యాప్తంగా పోలీసు, జీహెచ్‌ఎంసీ, జలమండలి, విద్యుత్, ఇతర ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాయి.

### భక్తి పారవశ్యంలో ముగిసిన ఉత్సవం

ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనంతో ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాల్లో అత్యంత ప్రధానమైన ఘట్టం ముగిసింది. మహాగణపతి చివరి దర్శనం కోసం తరలివచ్చిన భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. గణనాథుడి శోభాయాత్ర, నిమజ్జన ఘట్టం మొత్తం ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.





# రేవంత్‌కు అవార్డు

## 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్'

### కేరళలో ఘనంగా ప్రదానం

### రైతులు, బీసీలు, సామాన్యుల సంక్షేమ పాలనకు గుర్తింపు

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి కేరళలో ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ మహమ్మద్-2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్' పురస్కారం లభించింది. కేరళలోని నిలంబూరులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. దివంగత కేరళ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి ఆర్యదాన్ మహమ్మద్ స్మారకంగా ఆర్యదాన్ మహమ్మద్ ఫౌండేషన్ ఈ అవార్డును ఏటా అందిస్తోంది.

### సంక్షేమ కార్యక్రమాలకు గుర్తింపు

తెలంగాణలో రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలు, నాయకత్వాన్ని పరిగణనలోకి తీసుకుని రేవంత్‌రెడ్డిని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ చైర్మన్, నిలంబూరు ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ తెలిపారు. ప్రజాస్వామిక విలువల పట్ల సీఎం రేవంత్‌రెడ్డి నిబద్ధతను జ్యూరీ ప్రత్యేకంగా ప్రశంసించింది.

### ముగ్గురితో కూడిన జ్యూరీ

ఈ పురస్కార ఎంపికకు ఎంపీ బెన్నీ బెహనాన్, కేరళ రెవెన్యూ మంత్రి ఏపీ అనిల్‌కుమార్, ప్రముఖ రచయిత, మేధావి కల్పెట్ట నారాయణన్ సభ్యులుగా ఉన్నారు. వారి పరిశీలన అనంతరం రేవంత్‌రెడ్డిని 2026 సంవత్సరానికి ఉత్తమ ప్రజాసేవకుడిగా ఎంపిక చేశారు.

### రూ.లక్ష నగదు.. జ్ఞాపిక

పురస్కారంతో పాటు రూ.1 లక్ష నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేస్తారు. ఆర్యదాన్ మహమ్మద్ నాలుగో వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కేసీ వేణుగోపాల్ ఆర్యదాన్ మహమ్మద్ స్మారకోపన్యాసం చేశారు.

### ఆర్యదాన్ మహమ్మద్ స్మారకంగా..

కేరళకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి ఆర్యదాన్ మహమ్మద్ ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై, కేరళలోని నాలుగు ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేశారు. ఆయన ప్రజాసేవ, ప్రజాస్వామిక విలువలు, సంక్షేమ కార్యక్రమాలతో గుర్తింపు పొందారు. ఆయన జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ప్రతి ఏటా ప్రజాసేవలో విశిష్టంగా పనిచేసిన వారికి ఈ పురస్కారాన్ని అందిస్తోంది.

### కేరళ వేదికగా తెలంగాణ సీఎంకు గౌరవం

తెలంగాణ ముఖ్యమంత్రికి కేరళలోని ఫౌండేషన్ నుంచి ఈ పురస్కారం లభించడం రాష్ట్ర రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రైతులు, బీసీలు, సామాన్య ప్రజల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలతో పాటు ప్రజాస్వామిక విలువల పట్ల నిబద్ధతను అవార్డు ఎంపికకు ప్రాతిపదికగా ఫౌండేషన్ పేర్కొంది.

# గోదావరి వరదను ఒడిసిపట్టండి!

- ఎల్‌నినోను సాకుగా చూపి బాధ్యత నుంచి తప్పించుకోవద్దు
- ఎండిపోయిన రిజర్వాయర్లకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం
- నీళ్లు లేక సిద్దిపేటలో పామా యిల్ ఫ్యాక్టరీ నిర్వహణకు ఇబ్బందులు
- అన్నపూర్ణ, రంగనాయక సాగర్ డెడ్‌స్టోరేజీలో.. మల్లన్న సాగర్‌లో 13 టీఎంసీలే
- కొండపోచమ్మసాగర్‌లో 15కి 6 టీఎంసీలే
- ఎల్లంపల్లి నుంచి ఎత్తిపోస్తే పలు జలాశయాలకు నీరు
- దాదాపు 5 లక్షల ఎకరాలకు సాగునీటి ప్రయోజనం
- ఎల్‌ఎండీకి నీరందిస్తే కరీంనగర్, వరంగల్ జిల్లాలకు మేలు
- 24 గంటలూ మోటార్లు నడిపించాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి హరీశ్‌రావు లేఖ

### మోటార్లు నడిపి జలాశయాలను నింపండి రైతుల ఆవేదన కనిపించడం లేదా?



హైదరాబాద్, నేటిధాత్రి:

గోదావరిలో భారీ వరద ప్రవాహం కొనసాగుతున్న సమయంలో ఆ నీటిని ఎత్తిపోసి జలాశయాలను నింపాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాశారు. కాళేశ్వరం వ్యవస్థలో భాగంగా నిర్మించిన జలాశయాలను వరద సమయంలో నింపితే రైతులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

### ఐదు లక్షల ఎకరాలకు ప్రయోజనం

ఎల్లంపల్లి నుంచి నీటిని ఎత్తిపోసి మిడ్‌మానేరు, అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, గంధమల్ల, బస్వాపూర్ జలాశయాలకు తరలించాలని హరీశ్‌రావు కోరారు. దీనివల్ల దాదాపు ఐదు లక్షల ఎకరాల సాగు విస్తీర్ణానికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. మల్లన్నసాగర్‌ను నింపితే హైదరాబాద్ తాగునీటి అవసరాలతో పాటు మూసీ ప్రాజెక్టుకు నీరు తరలించే అవకాశం ఉంటుందన్నారు.

### పామాయిల్ రైతులకూ ఇబ్బందులే

సిద్దిపేట జిల్లా నర్మెట్టలోని పామాయిల్ ఫ్యాక్టరీ నిర్వహణకు రంగనాయకసాగర్ నుంచి నీటిని తరలించే ఏర్పాట్లు గతంలో చేశారని హరీశ్‌రావు తెలిపారు. ప్రస్తుతం రంగనాయకసాగర్‌లో నీరు లేకపోవడంతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్వహణకు ఇబ్బందులు ఏర్పడ్డాయని, పామాయిల్ సాగు చేస్తున్న రైతులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.

### ఎల్‌ఎండీని నింపితే..


మిడ్‌మానేరు దిగువన ఉన్న ఎల్‌ఎండీలో ప్రస్తుతం 11 టీఎంసీలే ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. అక్కడికి నీటిని తరలిస్తే కరీంనగర్, వరంగల్ జిల్లాల సాగు, తాగునీటి అవసరాలు తీరుతాయని పేర్కొన్నారు. పెద్దపల్లి, కరీంనగర్, రాజన్నసిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, యాదాద్రి భువనగిరి, మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్ జిల్లాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

### 24 గంటలూ మోటార్లు నడపాలి

గోదావరిలో వరద నీరు అందుబాటులో ఉన్నప్పుడే అన్ని మోటార్లను నడిపి జలాశయాలను నింపాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆన్-ఆఫ్ పద్ధతిలో కాకుండా 24 గంటలపాటు మోటార్లు నడపాలని కోరారు. ఎల్‌నినోను సాకుగా చూపి బాధ్యత నుంచి తప్పించుకోవద్దని, రాజకీయాలను పక్కనపెట్టి రైతు ప్రయోజనాలపై దృష్టి పెట్టాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సూచించారు.




నిష్పక్షపాత వార్తల నిలయం
# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక
22ND ANNIVERSARY


శనివారం 26-09-2026 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 163 రూ॥ 6.00






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# "డిఐజి" కనుసన్నల్లోనే డిప్యూటేషన్లు!
# అక్రమ రిజిస్ట్రేషన్లలో 50 శాతం కమీషన్లు!






- అవినీతి తగ్గించే ప్రయత్నంలో పాలకులు!
- మరింత సంపాదన పెంచుకునే వ్యూహంలో ఉద్యోగులు!!
- అనుకున్నదొక్కటి! అయినది ఒక్కటి!!
- శత కోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలు!?
- రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది?
- ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురౌతోంది?




## ప్రక్షాళన దిశగా మార్పుల కోసం ప్రయత్నం చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- మంత్రి ఒకటి తలిస్తే ఆ "డిఐజి" మరొకటి తలిచారు!
- మంత్రి ఆలోచన ఆ "డిఐజి" తనకు అనుకూలంగా మలుచుకున్నారు?
- పెద్ద ఎత్తున ఉద్యోగులను జోన్ మార్చి ఆదాయం ఎక్కువగా ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు తెచ్చారు!
- ఇక్కడే చాలా వ్యూహాత్మకంగా "డిఐజి" వ్యవహారించారు!
- "డిఐజి" కి తెలిసిన ఉద్యోగుల చేత కార్యాలయాలు నింపేశారు?
- పది శాంతం అందే కమీషన్ 50 శాతం అందేలా చేసుకున్నారు?
- ఆ జిల్లా నుంచే అనేక మంది ఉద్యోగులను డిప్యూటేషన్ మీద తెచ్చారు?
- ఫైనాన్సియల్ డిస్టిక్ట్ లో నింపేశారు?
- ఒక జోన్ ఉద్యోగులను మరో జోన్ లోకి తీసుకురావడం కుదరదు?
- అయినా నిబంధనలు ఉల్లంగించి ఉద్యోగులను డిప్యూటేషన్ మీద "డిఐజి" తీసుకొచ్చారు?
- జరుగుతున్న తతంగామంత "మంత్రి" దృష్టికి వెళ్ళిందని సమాచారం?
- చెప్పి చెప్పి "మంత్రి" గారికి కూడా విసుగొచ్చిందట?
- ఆ "డిఐజి" ని ఇతర జిల్లాకు బదిలీ చేశారు!
- అయినా అక్రమ సంపాదన లో ఆ "డిఐజి" కి వాటాలు వెళ్తూనే వున్నాయి?
- ఇప్పుడున్న సంపాదనకు వంద రేట్లు కమీషన్లు అందుకోవచ్చనుకుంటున్నారు?
- హైదరాబాద్ లోనే నివాసం ఉండొచ్చు?
- అవినీతి కి అడ్డు అదుపు లేకుండా చేశారు?
- సమస్యను పెనం మీద నుంచి పొయ్యిలో పడేశారు!
- ఉద్యోగుల నుంచి అందే పర్సంటెజ్ అయిదింతలు పెంచుకున్నారు!
- డిప్యూటేషన్ మీద వచ్చిన ఉద్యోగులు అక్రమ రిజిస్ట్రేషన్లు సాగిస్తూనే వున్నారు?
- లంచాలు విచ్చలవిడిగా తీసుకుంటున్నారు?
- అవకాశం వచ్చినప్పుడే సంపాదించుకోవాలనుకుంటున్నారు?

## డిప్యూటేషన్ మీద వచ్చిన వాళ్ళను పంపించేస్తేనే దరిద్రం పోతుందని జనం అంటున్నారు?

- కాలు కదపకుండా శాఖను ఏలొచ్చు అని "డిఐజి" కొత్త ఆలోచన చేస్తున్నారు??
- ఇదిలా వుంటే ఇతర జిల్లాకు వెళ్లడం ఆ "డిఐజి" కి సుతారం ఇష్టం లేదు?
- మళ్లీ "జాయింట్ ఐజీ" పోస్ట్ కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారని సమాచారం?
- అవసరమైతే కోర్టు ను ఆశ్రయించైన "జాయింట్ ఐజి" కావాలని చూస్తున్నట్లు తెలుస్తోంది?
- "జాయింట్ ఐజీ" పోస్ట్ స్టేట్ పోస్ట్?
- తెలంగాణ లోని అన్ని జిల్లాల "డిఆర్" లు, "సబ్ రిజిస్ట్రార్లు" చేతిలో వుంటారు?
- ఆస్తులను పరిరక్షించు కోవచ్చు?
- కూర్చున్న చోటుకే కమీషన్లు తెప్పించుకోవచ్చు?

# దసరాకు కొత్త పెన్షన్లు

▶▶అక్టోబర్ నుంచే పంపిణీకి ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం...

▶▶18వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పసుల శ్రీనివాస్...



**పరకాల, నేటిధాత్రి:** అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్టోబర్ నుంచే కొత్త పెన్షన్లు అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమని 18వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పసుల శ్రీనివాస్ అన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని కొత్తగా అర్హత పొందిన లబ్ధిదారులకు పెన్షన్లు అందించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. ఏళ్లుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు,వితంతువులు,ఒంటరి మహిళలు,నిరుపేదలకు ఈ నిర్ణయం ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు.అర్హులైన లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేసి దసరా పండుగలోపే పెన్షన్ సొమ్ము అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని పసుల శ్రీనివాస్ పేర్కొన్నారు.

# మెట్‌పల్లి ప్రెస్ క్లబ్‌లో ఘనంగా చీటి శ్రీనివాస్ రావు52వ జన్మదిన వేడుకలు



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( టీ.యూ.డబ్ల్యూ.జే – ఐ.జే.యు) జగిత్యాల జిల్లా అధ్యక్షులు, మన తెలంగాణ దినపత్రిక జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చీటి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు విచ్చేసిన తోటి పాత్రికేయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు శ్రీనివాస్ రావును ఘనంగా సత్కరించి, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి తమ ఆనందాన్ని పంచుకున్నారు. పాత్రికేయ వృత్తిలో నిత్యం ప్రజా సమస్యలపై గళం ఎత్తుతూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తున్న శ్రీనివాస్ రావు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ , క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పింజరి శివ కుమార్, పుండ్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ ,బొల్లం రాజు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, ఎస్పి రమణ, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్, సమీర్ అలీ , తెలుకంటి గంగాధర్ అజ్మీర గంగాధర్ నాయక్ జరుపల రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

అరేళ్ళ యాదయ్య....



**బాలానగర్, నేటిధాత్రి:** జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామన్‌గౌడ్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ అరేళ్ల యాదయ్య డిమాండ్ చేశారు. వ్యాఖ్యలను ఉపసంహరించుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ప్రజా ప్రతినిధులపై వ్యాఖ్యలు చేసే ముందు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని అరేళ్ల యాదయ్య తెలిపారు.

# పీఏసీఎస్ చైర్మన్‌కు సన్మానం



**వర్ధన్నపేట, నేటిధాత్రి:** నూతనంగా నియమితులైన వర్ధన్నపేట మండల పీఏసీఎస్ చైర్మన్ అబ్బిడి రాజీరెడ్డిని యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతల్లో రాణించాలని ఆకాంక్ష వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీరెడ్డికి అభినందనలు తెలిపి, పీఏసీఎస్ చైర్మన్‌గా రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోశాల వెంకన్నగౌడ్, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మరుపట్ల సాయికుమార్, ఎర్ర శ్రీకాంత్, సర్పంచ్‌లు దుబ్బ అంజయ్య, బత్తిని దశరథం, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటికి తక్షణ పరిష్కారం



కాలువను జేసీబీతో శుభ్రం చేయించిన కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్

**పరకాల, నేటిధాత్రి:** పరకాల మున్సిపాలిటీ 10వ వార్డు పరిధిలోని ఆర్టీసీ డిపో సమీపంలో భారీ వర్షాల కారణంగా నీరు నిలిచి ఇబ్బందులు ఏర్పడటంతో కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ వెంటనే స్పందించారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు,మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ సహకారంతో జేసీబీని ఏర్పాటు చేసి మురుగు కాలువను శుభ్రం చేయించారు.కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని మున్సిపల్ సిబ్బందితో తొలగించి,నిలిచిన వర్షపు నీరు సజావుగా వెళ్లేలా చర్యలు చేపట్టారు.దీంతో స్థానికులకు నీటి నిల్వ సమస్య నుంచి ఉపశమనం లభించింది.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి,జవాన్ కిషోర్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరకాల వంద పడకల ఆసుపత్రిలో ఓపీకి శ్రీకారం

▶▶నేటి నుండే వైద్య సేవలు ప్రారంభం.. ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో...



**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో ఓపీ సేవలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి.ఈ నేపథ్యంలో శుక్రవారం ఆసుపత్రిని రెవెన్యూ డివిజన్ అధికారి డిఎస్ వెంకన్న పరిశీలించారు.ఓపీ సేవలు సజావుగా కొనసాగేందుకు ఆసుపత్రిలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓపీ సేవలు అందేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.పరకాల రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి,నేటి నుంచి వంద పడకల ఆసుపత్రిలో అందుబాటులోకి రానున్న ఓపీ సేవలను వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ టి.విజయలక్ష్మి,వైద్యుల బృందం పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో మాయాజాలం ఇంకెన్నాళ్లు

▶▶భాజపా గీసుగొండ మండల అధ్యక్షుడు కొంగర రవికుమార్....

▶▶కేంద్ర నిధులపై ఇన్నాళ్లూ ఎందుకు చెప్పలేదు?



**గీసుగొండ, నేటిధాత్రి:** ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని భాజపా గీసుగొండ మండల అధ్యక్షుడు కొంగర రవికుమార్ ఆరోపించారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధుల గురించి ఇన్నాళ్లూ ప్రజలకు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. ఇళ్ల నిర్మాణ బిల్లులు పెండింగ్‌లో ఉండటానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులను ఇతర అవసరాలకు మళ్లించకుండా ఇళ్ల నిర్మాణానికే వినియోగించాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులను వెంటనే చెల్లించాలని, సంక్షేమ పథకాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని రవికుమార్ డిమాండ్ చేశారు.

# అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు, దళితులకు భూమి పంపిణీ నిర్ణయంపై సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

▶▶డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ...







**హనుమకొండ, నేటిధాత్రి:** అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించడం, అర్హులైన దళితులకు భూమి పంపిణీ చేయాలనే నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ మాదిగ హక్కుల దండోరా, దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ సర్కిల్‌లో కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సీఎం నిర్ణయాన్ని స్వాగతించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాదిగ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించడం దళిత కుటుంబాల భూ హక్కులు, ఆత్మగౌరవం, ఆర్థిక భద్రతకు ఎంతో కీలకమని అన్నారు. గత ప్రభుత్వాల కాలంలో వివిధ కారణాలతో దళిత కుటుంబాలకు భూములకు సంబంధించి ఏర్పడిన సమస్యలను సమగ్రంగా సమీక్షించి, అర్హులైన వారికి తిరిగి న్యాయం చేయాలని కోరారు.దళితుల భూములకు సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా పరిశీలించి, అన్యాయంగా ఇతరుల పేర్లకు మారినట్లు తేలిన భూములను అర్హులైన అసలు హక్కుదారులకు తిరిగి అందించే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కోరారు.అలాగే అసైన్‌మెంట్ యాక్ట్--1977 ప్రకారం మోర్టేజ్ లోన్స్ పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో భూ సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యలను గుర్తుచేసుకుంటూ, భూ హక్కుల పరిరక్షణకు ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ధన్యవాదాలు తెలిపారు.రాజేందర్ సురేష్ బాబూరావు మాట్లాడుతూ దళితుల భూ హక్కులు, సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలకు తమ మద్దతు ఉంటుందని వారు తెలిపారు.కార్యక్రమంలో చుంచు రాజేందర్, మాదాసు సురేష్, మన్నే బాబురావు, రామచందర్, కేడేల ప్రసాద్, స్వామి, మందవీరస్వామి, రవీందర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతానికి 150 ఏళ్లు



ఎలుకుర్తి హవేలీలో విద్యార్థులచే పూర్తి గీతం ఆలాపన

**గీసుకొండ, నేటిధాత్రి:** గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వందేమాతరం గీతాన్ని పూర్తిగా ఆలపించారు. అనంతరం గీత రచయిత బంకించంద్ర చటర్జీని స్మరించుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కరాచారి, ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ నూతన కార్యవర్గం



**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. గతంలో ప్రకటించిన కమిటీని రద్దు చేసి, తాజాగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడిని మినహాయించి మిగతా కార్యవర్గాన్ని పీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్‌పర్సన్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రకటించారు.ఈ నూతన కార్యవర్గంలో మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా చిలుక మల్లేష్ నియమితులయ్యారు.నూతనంగా నియమితులైన ఎస్సీ సెల్ కమిటీ సభ్యులందరికీ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.

# జర్నలిస్ట్ వనం భాస్కర్ మృతి



నివాళులర్పించిన జర్నలిస్టులు

**గీసుకొండ, నేటిధాత్రి:** గీసుకొండ మండలంలోని కీర్తినగర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ వనం భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతికి సంతాపంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్‌తో పాటు పలువురు జర్నలిస్టులు భాస్కర్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వనం భాస్కర్ కుటుంబానికి ప్రెస్‌క్లబ్ తరఫున రూ.25 వేల ఆర్థికసాయం అందించారు. అంతకుముందు ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలోనూ కుటుంబానికి క్లబ్ తరఫున రూ.20 వేల ఆర్థికసాయం అందించినట్లు జర్నలిస్టులు తెలిపారు. భాస్కర్ మృతి జర్నలిస్టు లోకానికి తీరని లోటని, ఆయన కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో టీయూడబ్ల్యూజే (హెచ్-143) వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొరుకొప్పుల నరేందర్, టీయూడబ్ల్యూజే--ఐజేయూ వరంగల్ జిల్లా కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, ప్రెస్‌క్లబ్ ఈసీ సభ్యులు ఎండీ నయీంపాషా, కమటం వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్టులు దాసరి శ్రీనివాస్, అడుప మహేష్, జన్ను స్వామి, కందుల శ్రీధర్, పెరుమాండ్ల మధు, బండి రవి, మోహన్, చినబాబు, నీలం శివ, ఉమాశంకర్, పాషా, అక్రం, రాజేశ్, శ్యాం, గంగరాజు, కృష్ణాకర్, గణేష్ ,సాయి ,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

▶▶ప్రభుత్వ పథకాలు,ఎరువుల బుకింగ్,పంటల కొనుగోళ్లకు ఫార్మర్ ఐడీ కీలకం...



**పరకాల, నేటిధాత్రి:** పట్టాదారు పాస్‌బుక్ కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఫార్మర్ ఐడీ పొందాలని ఏఈఓ అహ్మద్ రజా సూచించారు.శుక్రవారం రాజిపేట శివారులో నిర్వహించిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ ఐడీ కీలకమని తెలిపారు. ఫర్టిలైజర్ ఫ్రేమవర్క్ ఫర్ సేల్ యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ చేసుకోవడంతోపాటు పత్తి,వరి తదితర పంటల కొనుగోలు సమయంలోనూ ఫార్మర్ ఐడీ అవసరమవుతుందని పేర్కొన్నారు.రైతులకు అందించే ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు కూడా ఫార్మర్ ఐడీ అవసరం ఉంటుందని తెలిపారు.అందువల్ల పట్టాదారు పాస్‌బుక్ కలిగిన రైతులు ఆలస్యం చేయకుండా సమీపంలోని మీ సేవ,కామన్ సర్వీస్ సెంటర్‌లో లేదా సంబంధిత ఏఈఓను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు.

# పాఠశాలలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై విస్తృత అవగాహన సదస్సు



**ముత్తారం, నేటిధాత్రి:** ముత్తారం మండలంలోని లక్కారం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మరియు పాఠశాల సిబ్బందికి హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆదేశాల మేరకు, ఐసీటీసీ కౌన్సిలర్ సత్యానంద్ తో కలిసి మచ్చుపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఇన్‌ఛార్జ్ బొల్లం దీప్తి ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులకు హెచ్ఐవి/ఎయిడ్స్‌పై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ... హెచ్ఐవి ఎచ్ ఐ వి అనేది మానవ నిరోధక శక్తిని క్షీణింపజేసే వైరస్ అని, ఇది ముదిరిన స్థితిని ఎయిడ్స్ అంటారని తెలిపారు. సురక్షితం కాని లైంగిక సంబంధాలు, పరీక్షించని రక్తాన్ని ఎక్కించడం, వాడిన సిరంజిలు/సూదులను తిరిగి వాడటం మరియు వ్యాధిగ్రస్తురాలైన తల్లి నుండి బిడ్డకు ఇది సంక్రమిస్తుందని స్పష్టం చేశారు.అయితే హెచ్ఐవి బాధితులతో కలసి మెలిసి ఉండటం, కరచాలనం చేయడం, ఒకే పళ్లెంలో ఆహారం తినడం లేదా దోమలు కుట్టడం వల్ల ఈ వ్యాధి వ్యాపించదని అపోహలను తొలగించారు. యువత సరైన జీవనశైలిని అలవర్చుకోవాలని, సమాజంలో హెచ్ఐవి బాధితులఫ పట్ల ఉన్న వివక్షను వీడి వారిని ఆదరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పుష్పలత, ఆశా కార్యకర్త కల్పనలతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం), ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం..

▶▶రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.

▶▶ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దాలి.

▶▶ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.



**ములుగు, నేటిధాత్రి:** పల్లెలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు.శుక్రవారం మల్లంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమంలో మంత్రి అనసూయ సీతక్క, రూరల్ డెవలమెంట్ ప్రత్యేక కమిషనర్ శ్రీలక్ష్మి ఐ ఫ్ ఎస్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలన, మొక్కల పెంపకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. 'స్వచ్ఛత హి సేవ' పక్షోత్సవాల్లో భాగంగా చేపట్టిన 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో మంత్రి సీతక్క మొక్కను నాటారు. పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత అంశాలపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.నిత్యం గ్రామాల పరిశుభ్రత కోసం సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులను మంత్రి ఘనంగా సన్మానించారు. కార్మికులకు సబ్బులు, కొబ్బరి నూనె, మాస్కులు, గ్లౌజులతో కూడిన పీపీఈ కిట్లను పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ అడవులు, పచ్చదనం కారణంగానే ములుగు జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. ప్రకృతే మానవాళికి, జీవరాశులకు జీవనాధారమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్‌ను పూర్తిగా దూరం చేయాలని పిలుపునిచ్చారు.పరిశుభ్రతను పాటిద్దాం.. పచ్చదనాన్ని పెంచుదాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందామని మంత్రి పేర్కొన్నారు. 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం చేయాలని కోరారు.మహిళా సంఘాల సభ్యులతో పాటు ప్రజలంతా శ్రమదాన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మంత్రి సూచించారు. శారీరక శ్రమతోనే ఆరోగ్యంగా, దృఢంగా ఉండగలమని తెలిపారు. ఎండ, వాన, చలిని తట్టుకుంటూ కష్టపడే తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని, ప్రకృతితో మమేకమై జీవించాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. మంచి విద్యార్థులుగా ఎదిగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, జిల్లాకు పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మిషన్ డైరెక్టర్ సురేష్ బాబు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి పి ఓ వెంకయ్య, డి ఆర్ డి ఓ రవీందర్, యం పి ఓ రహీం, ఏ పి డి, స్వచ్ఛ భారత్ మిషన్ డిస్టిక్ కో ఆర్డినేటర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి చేసిన మంత్రి సీతక్క



**భూపాలపల్లి, నేటిధాత్రి:** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి మండలం, పెద్దాపూర్ రైతు వేదికలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 15 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా ఆరోగ్యశ్రీ సేవలు, ఆదాయ ధ్రువీకరణ తదితర అవసరాలకు కీలకమైన అధికారిక పత్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళలకు గౌరవం, స్వేచ్ఛతో పాటు ఆర్థిక స్వావలంబన కల్పించాలనే ముఖ్యమంత్రి రేవంతిరెడ్డి ఆలోచన మేరకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులను మహిళల పేరిటే మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రతా పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, రానున్న 10 నుంచి 15 రోజుల్లో కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వయం ఉపాధి పొందేందుకు, వ్యాపారాలు ప్రారంభించేందుకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంఘాల ద్వారా రూ.లక్ష వరకు రుణం అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వివిజి రాంజీ పథకం కింద గ్రామాల్లో సుమారు 370 రకాల పనులు చేపట్టేందుకు అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి సగటున రూ.50 లక్షల వరకు నిధులు వచ్చే అవకాశం ఉన్నందున మేకల షెడ్లు, కోళ్ల ఫారాలు, ఫామ్ పాండ్లు, డ్రైనేజీలు, కాలువలు తదితర పనులను చేపట్టి గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు వీవో భవనాలు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో గుడిసెలు, తాత్కాలిక నివాసాల్లో ఉన్న పేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలనుకునే సొంత స్థలంలో నిలబడి ఫోటోలు ఇవ్వాలని సూచించారు. దీనివల్ల క్షేత్రస్థాయి పరిశీలన సులభతరం అవుతుందని పేర్కొన్నారు. జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా, సురక్షితంగా నిత్యావసర సరుకులు అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆగస్టు 15 నుంచి జిల్లా వ్యాప్తంగా పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,39,530 స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా 3,95,962 మంది లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మండల పరిధిలోని పెద్దాపూర్, బావుసింగ్‌పల్లి, మూలపల్లి, లంబాడితండ, సుబ్బక్కపల్లి గ్రామాల్లో మొత్తం 1,993 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. నకిలీ, డూప్లికేట్ కార్డులకు తావులేకుండా హోలోగ్రామ్, ఇష్యూయింగ్ అథారిటీ ముద్ర, హిడెన్ ఇమేజ్ తదితర తొమ్మిది రకాల భద్రతా ఫీచర్లను ప్రభుత్వం కార్డుల్లో పొందుపరిచినట్లు కలెక్టర్ తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులను టీ-రేషన్ మొబైల్ యాప్‌తో అనుసంధానం చేసినట్లు స్పష్టంచేశారు. దీని ద్వారా ప్రజలు తమ రేషన్ కార్డు వివరాలను డిజిటల్‌గా వినియోగించుకోవచ్చన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల విధానంతో రేషన్ పంపిణీలో లీకేజీలను అరికట్టి, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి రావాల్సిన కోటా సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, ఎంపిడిఓ తరుణ్ ప్రసాద్, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బకాయిలు వెంటనే చెల్లించాలి

▶▶ కార్మికుల 6 ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలి...
▶▶ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి...
▶▶ ఈ నెల 30న సీసీసీ కార్నర్‌లో ధర్నా....




**మంచిర్యాల, నేటిధాత్రి:** సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే చెల్లించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. శుక్రవారం నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న సీసీసీ కార్నర్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి హాజరుకానున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి సంస్థకు రావాల్సిన సుమారు రూ.55 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ నిధులతో సింగరేణి సంస్థ ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, భద్రతకు మరింత ప్రాధాన్యత కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. కార్మికుల

▶▶ **ఆరు ప్రధాన డిమాండ్లు లాభాల్లో 40 శాతం వాటా:** 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగరేణి వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, అందులో 40 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.

▶▶ **ప్రతి నెల మూడు మెడికల్ బోర్డులు:** కార్మికులకు సంబంధించిన మెడికల్ బోర్డు విషయంలో జాప్యం లేకుండా ప్రతి నెల మూడు మెడికల్ బోర్డులు నిర్వహించాలని కోరారు. ఎలాంటి అక్రమాలు, అన్యాయాలకు తావులేకుండా పారదర్శకంగా అర్హులైన కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు.

▶▶ **ఇంటి స్థలం, రుణ సదుపాయం:** కార్మికుల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు రెండు గుంటల స్థలం కేటాయించడంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు బ్యాంకు రుణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.

▶▶ **భద్రతా పరికరాలు అందించాలి:** కార్మికుల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నాణ్యమైన పనిముట్లు, హెల్మెట్లు, సేఫ్టీ షూస్‌తో పాటు ఇతర భద్రతా పరికరాలను సకాలంలో అందించాలని అన్నారు.

▶▶ **డిస్మిస్ కార్మికుల కేసుల పునఃపరిశీలన:** డిస్మిస్ అయిన కార్మికుల కేసులను మానవతా దృక్పథంతో, నిబంధనలకు అనుగుణంగా పునఃపరిశీలించి, అర్హత ఉన్న కార్మికులకు మరో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

▶▶ **కార్మికుల హక్కులకు రక్షణ...:** కార్మికుల శ్రమకు గౌరవం, హక్కులకు రక్షణ, కుటుంబాలకు భద్రత అనే లక్ష్యంతో సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి బీజేపీ నిరంతరం పోరాడుతుందని రఘునాథ్ వెరబెల్లి అన్నారు. సింగరేణి బలపడడంతో పాటు కార్మిక కుటుంబాల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కమలాకర్‌రావు, సీనియర్ నాయకులు వెర సత్యనారాయణ, నస్పూర్ పట్టణ అధ్యక్షుడు కుర్ర చక్రవర్తి, నస్పూర్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, శ్రీరాంపూర్ ప్రధాన కార్యదర్శులు పొన్నవేణి సదయ్య, రమణవేణి శ్రీనివాస్, శ్రీరాంపూర్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జిట్టవేణి రేణుక, ప్రధాన కార్యదర్శి బొంగోని శిరీష, సృజన, కార్మిక సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్ల మహేందర్, నాయకులు బొజ్జ నరసయ్య, ఆటుకుపురం సమ్మయ్య, బొద్దున రమేష్, బీఎంఎస్ ఏరియా సెక్రెటరీ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రక నేపథ్యం గల దేవాలయమును సందర్శించిన విద్యార్థులు.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండలం లోని జెడ్. పి. ఎచ్. ఎస్ ఉన్నత పాఠశాల నైన్ పాక విద్యార్థిని విద్యార్థులు శుక్రవారం రోజున నా పాక నర్సత్తోభద్ర దేవాలయం సందర్శించడం జరిగింది. చారిత్రక నేపథ్యం ఉన్నటువంటి ఈ ఆలయం విశిల పైన నిర్మితమైన క్రీస్తు శకం ఏడవ శతాబ్దానికి చెందినట్లుగా భావిస్తున్నారు, కావున మన వారసత్వ సంపదను విద్యార్థులకు పరిచయం చేయాలని ఉద్దేశంతో వాటి రక్షణ మనందరి బాధ్యతని వారిలో అవగాహన కలిపించడం జరిగింది. అనంతరం వీరికి నాపాక లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు పెద్దాల ప్రభాకరాచార్యులు ప్రత్యేక పూజలు జరిపించి వారిని ఆశీర్వదించారు వీరి వెంట ఆలయ చైర్మన్ యాదండ్ల రాజయ్య రాయరాకుల రాజయ్య ఎర్రబెల్లి రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఉపాధ్యాయులు ప్రణీత పల్లవి ప్రవీణ్ రఘు ప్రసాద్ ఓదెలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువుల తయారీకి ఐటీడీఏ ప్రోత్సాహం




**ఆళ్ళపల్లి, నేటిధాత్రి:** మండల పరిధిలోని రాయపాడు గ్రామంలో ఆదివాసీ గిరిజన రైతులకు లబ్ధి చేకూర్చే లక్ష్యంతో గిరిజన సంక్షేమ శాఖ, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం, మరియు అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో 'సేంద్రియ ఎరువుల తయారీపై శిక్షణ కార్యక్రమం' శుక్రవారం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐటీడీఏ డిడిఎం హరికృష్ణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు స్వయంగా సేంద్రియ ఎరువులు తయారు చేసుకునేందుకు ఐటీడీఏ అన్ని విధాలా సహకారం అందిస్తోందని తెలిపారు. రైతులు ఈ శిక్షణ ద్వారా సేంద్రియ ఎరువుల తయారీని నేర్చుకుని పర్యావరణ అనుకూల వ్యవసాయం వైపు అడుగులు వేయాలని, తద్వారా పంట దిగుబడిని పెంచుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న రైతులకు అవసరమైన ఏకరూప దుస్తులు (యూనిఫాం) తో పాటు వర్మీ కంపోస్ట్ షెడ్‌లలో వేసేందుకు వానపాములను అందజేశారు. అనంతరం ఏడీఏ తాతారావు మాట్లాడుతూ... వర్మీ కంపోస్ట్ వాడకం వల్ల నేల భూసారం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. సేంద్రియ ఎరువులు వాడటం వల్ల పంటలకు ఎలాంటి హాని కలగదని, పైరు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు వేర్లు లోతుగా బలంగా విస్తరించి అధిక దిగుబడి సాధించడానికి దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళపల్లి వ్యవసాయ అధికారి కుమార్ రాజు, ఇల్లందు వైటీసీ ప్రిన్సిపల్ అనసూయ, రాయపాడు సర్పంచ్ చిన్నపాపయ్య, స్థానిక నాయకులు పెండకట్ల పాపారావు, ఇతర అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.




# జూనియర్ కబడ్డీ జట్టుకు క్రీడా దుస్తుల పంపిణీ




**నర్సంపేట, నేటిధాత్రి:** రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వరంగల్ జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ఎస్సార్ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆకాంక్షించారు. వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖానాపురం మండలం అశోక్‌నగర్‌లోని సైనిక్ స్కూల్‌లో గత పది రోజులుగా నిర్వహిస్తున్న జూనియర్ బాలుర కబడ్డీ శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా జట్టుకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అక్టోబర్ 1 నుంచి 4 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వరంగల్ జట్టు విజయం సాధించాలని కోరారు. క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడుతూ నైపుణ్యాలు ప్రదర్శించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని పిలుపునిచ్చారు. కబడ్డీ క్రీడాభివృద్ధికి, క్రీడాకారులకు అసోసియేషన్ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మహమ్మద్ అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ.. శిక్షణ శిబిరంలో నేర్చుకున్న మెళకువలతో రాష్ట్ర పోటీల్లో రాణించాలని సూచించారు. ప్రత్యేక అతిథులుగా హాజరైన సైనిక్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ అనూష, జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సాయిల్ మాట్లాడుతూ సైనిక్ స్కూల్‌లో కబడ్డీ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి ముఖర్జీ, సహాయ కార్యదర్శి కక్కెర్ల మల్లికార్జున్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవీందర్, నర్సంపేట స్టేడియం ఇన్‌చార్జ కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్, సైనిక్ స్కూల్ లెఫ్టినెంట్ కర్నల్ కిరణ్, ఉపాధ్యాయులు మహేష్, తిరుపతి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు బాసటగా కాంగ్రెస్



**తొర్రూర, నేటిధాత్రి:** పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కన్న మహబూబ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వెలికట్టె గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు. గ్రామానికి చెందిన సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్ తల్లి బందు ఎల్లమ్మ, అదే గ్రామానికి చెందిన బండ నారాయణలను వారి నివాసాలకు వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి, అవసరమైన సమయంలో అన్ని విధాలుగా అండగా ఉంటామని జక్కన్న మహబూబ్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం ఇరువురికి పండ్లు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వెన్నం సోమిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ధర్మారపు కిరణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు నకిరేకంటి వెంకన్న, వార్డు సభ్యులు వీరమనేని రమేష్ రావు, మహంకాళి సంపత్, ఎర్రం రాజు యాదవ్, మహంకాళి మల్లేష్, బందు వెంకన్న, బందు రవి, బందు రాములు, బందు యాకయ్య, బందు శ్రీను, రాపాక అనిల్ కుమార్, ఏసబోయిన మహేష్, కొమ్ము వెంకటేశు, ఏసబోయిన గణేష్, ధరావత్ అనిల్, వేల్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# చలో యాదగిరిగుట్ట పోస్టర్ ఆవిష్కరణ



**ఈ నెల 27న యాదగిరిగుట్ట సభ విజయవంతం చేయాలి...**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అర్బన్ అధ్యక్షులు యాళ్ల సురేందర్ ఆధ్వర్యంలో చలో యాదగిరి గుట్ట పోస్టర్ ఆవిష్కరణ చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి. మందల. రవీందర్ రెడ్డి. జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం. ఆత్మ గౌరవం ప్రధాన ఎజెండా గా ఫోరమ్ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే వార్షికోత్సవ సభలో గత 9 సంవత్సరాలుగా ఉద్యమ తీరును సమీక్షించుకుంటూ రానున్న కాలంలో ప్రభుత్వం ద్వారా ఉద్యమ కారులకు రావాల్సిన తెలంగాణా ఉద్యాకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ, 250 గజాల ఇంటి స్థలం జార్ఖండ్ తరహా లో 25000 రూపాయల పెన్షన్, విద్య వైద్య రంగాలలో కుటుంబం సభ్యులకు రిజర్వేషన్ సౌకర్యం, బస్సు రైలులలో ఉచిత ప్రయాణం సౌకర్యాలు కల్పించాలి భూపాలపల్లి జిల్లాలోని రాష్ట్ర జిల్లా మండల, గ్రామ ఉద్యమ కారులు.. ఉద్యమ కారుల ఫోరమ్ జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మండల బాధ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పైడిపెల్లి రమేష్. రాష్ట్ర నాయకులు పున్నం రవి మేకల సంపత్ కుమార్ యాదవ్. నరివేద్ది వెంకట నారాయణ,, జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలు ఆదర్శనీయం



**నర్సంపేట, నేటిధాత్రి:** పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ అన్నారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ.. సమాజంలో చివరి వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు అందాలనే లక్ష్యంతో దీన్ దయాళ్ ప్రతిపాదించిన 'అంత్యోదయ' భావజాలం నేటికీ ఎంతో ప్రాసంగికమైనదని స్పష్టం చేశారు. దేశం, సమాజ పురోగతి కోసం ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ దీన్ దయాళ్ ఆశయ సాధనకు బీజేపీ కార్యకర్తలు నిరంతరం ప్రజాసేవలో పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకుడు జూలూరు మనీష్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, నాయకులు ముత్యాల శ్రీనివాస్, నర్సయ్య, అజీమ్, అనిల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని జడలపేట గ్రామ వాస్తవ్యులు కీ.శే ఒద్దుల కొమురా రెడ్డి కుటుంబ సభ్యులను. మరియు చల్లగరిగ వాస్తవ్యులు మాజీ ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి మాతృమూర్తి కీ.శే కొంకాల రాధమ్మ కుటుంబ సభ్యులనను శుక్రవారం రోజున మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్, బి ఆర్ ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి బి ఆర్ఎస్ నాయకులు రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు నర్సాగౌడ్ ను పరామర్శించిన రాజారాం యాదవ్



**నిర్మల్, నేటిధాత్రి:** గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ అమరవేణి కుమారు సిద్ధార్థ బహుజన్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు, ఓయూ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజారాం యాదవ్ శుక్రవారం కుటుంబాన్ని పరామర్శించారు. జిల్లా కేంద్రంలోని వెంకటాపూర్ కాలనీలో గల సిద్ధార్థ్ నివాసానికి వెళ్లిన ఆయన, సిద్ధార్థ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన తల్లిదండ్రులు అమరవేణి నిర్మల – నర్సాగౌడ్ దంపతులను, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రాజారాం యాదవ్ మాట్లాడుతూ.. బీకామ్, ఎల్ఎల్బీ పూర్తిచేసి, చేతికొచ్చిన ఏకైక కుమారుడు అకాల మరణం చెందడం తీవ్ర విచారకరమన్నారు. సిద్ధార్థ్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జనసభ రాష్ట్ర నాయకులు రుత్విక్ యాదవ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గణప సముద్రంలో 75 బొజ్జ గణపతి విగ్రహాల నిమజ్జనం



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో గణపతి నవరాత్రులహొఅనంతరం గణప సముద్రం సరస్సు లో గణపతి విగ్రహాలను బుధ గురువారాల్లో ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమం పూపూర్తయింది. గణపురం మండలం తో పాటు వివిధ మండలాల నుండి వచ్చిన 75 విగ్రహాలను సరస్సులో నిమజ్జనం చేశారు. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా కాళేశ్వరం, గణప సముద్రం సరస్సుల వద్ద మాత్రమే నిమజ్జనం స్పాట్ లను అధికారులు ఏర్పాటు చేశారు. రెండు రోజులపాటు కొనసాగిన నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. గణపురం సిఐ కరుణాకర్ రావు, తాసిల్దార్ అడ్లూరి రాజేశ్వరరావు, ఎస్ఐ బొరగల అశోక్, ఎంపీడీవో శ్రీకాంత్, గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, బుర్రకాయల గూడెం సర్పంచ్ తుమ్మల సంపత్, ల ఆధ్వర్యంలో సింగరేణి రెస్క్యూ టీం, ఫైర్ సిబ్బంది, నిమజ్జనం వద్ద సేవలందించారు.

# మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దెబ్బకు నీళ్ళ కొరకు ఎమ్మెల్యే లను కర్ణటక కు పంపారు

▶▶ అవగాహన లేని ఎమ్మెల్యే మేఘారెడ్డి...
▶▶ విలేకరుల సమావేశంలో బీ ఆర్ ఎస్ నేతలు....



**వనపర్తి, నేటిధాత్రి:** మాజీమంత్రి నిరంజన్ రెడ్డి దెబ్బకు ఎమ్మెల్యే లను జూరాల కు నీళ్లు వదలదానికి కర్ణట కు పంపి సీఎం తో మాట్లాడి కొద్దీ నీళ్లను మాత్రం సరఫరా చేయంచారని జిల్లా బీఆర్ ఎస్ అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాజి మంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు జూన్ మొదటి వారములో. నీళ్లు వచ్చి ఉంటే రైతులు నష్టపోకుండ ఉండే వారని అన్నారు వనపర్తి ఎమ్మెల్యే అవగాహన సోయి లేదని కాంటాక్ట్ రని డబ్బులు తీసుకొని పనులు చేయి శీచారని వారు పేర్కొన్నారు వనపర్తి జిల్లా రైతులకు బీ ఆర్ ఎస్ సూచనలు ఇచ్చిన పట్టించుకోకుండా ఇబ్బందులకు గురి చేశారని వారు విమర్శించారు 8.8 టి ఎం సి ల నీళ్లు ఉన్నాయని పంపులు ఆన్ చేయడం లేదని వారు విమర్శించారు 1.5 టి ఎం సి లు మాత్రమే నీళ్లు అడిగారని అన్నారు మిగతా ఎక్కువగా పోతిరెడ్డిపాడు కు నీళ్లు వెళుతున్న యాని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఎర్రవల్లి దగ్గర రైతులు ఆందోళన చేపట్టారని తెలిపారు రైతు ల కొరకు బీజేపీ పక్షాన పోరాటం చేస్తే తప్పు లేదని శ్రీధర్ అన్నారు అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రచారలో ముందు ఉన్నదని అన్నారు వృద్దులు తిట్టుకుంటూ న్నారని వారు పేర్కొన్నారు ఘన పురము మండలానికి చెందిన బీమ్ రెడ్డి వనపర్తి జిల్లా ను నష్టం చేశారని బినామి సాయి చరణ్ రెడ్డి ఏ సి బీ అధికారులు సోదాలు నిర్వహించారని అన్నారు ఎమ్మెల్యే చూపిస్తున్న 299 టి ఎం నీళ్లు చూపించడము ఆయనకు తెలియక పోవడంతో అవగాహన లోపం ఉన్నదని అన్నారు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పోరాటం తో జూరాల కు నీళ్లు రైతులకు వచ్చాయని అన్నారు బీ ఆర్ ఎస్ రైతు ల తరుపున విజయం సాధించామని అన్నారు డి ఎస్ పి బీమ్ రెడ్డి బినామి పేరుతో డబ్బులు సంపాదించారని గట్టు యాదవ్ శ్రీధర్ అన్నారు ఈ విలేకరుల సమావేశములో నందిమల్ల. అశోక్, కురుమూర్తియాదవ్, గంధం. పరంజ్యోతిఎద్దుల. సాయి కుమార్ ఎం. రాజశేఖర్, పెద్దింటి. వెంకటేష్, నాగన్న యాదవ్, బొబ్బిలి. ప్రేమ్ కుమార్, నీలస్వామి, సునీల్ వాల్మీకి, చిట్యాల. రాము పెండం నాగన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సమస్యలతో రైతు ఆత్మహత్య



**గీసుకొండ, నేటిధాత్రి:** తీవ్రమైన ఆర్థిక, వ్యక్తిగత సమస్యలతో మనస్తాపానికి గురై గడ్డిమందు తాగి ఓ రైతు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ డి. విశ్వేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం...వంచనగిరి గ్రామానికి చెందిన ఎడ్డె రవికుమార్ (42) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంతకాలంగా ఆర్థిక, వ్యక్తిగత సమస్యల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురవుతున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 20న గ్రామంలోని బతుకమ్మ గద్దె సమీపంలో పారాక్వాట్ అనే గడ్డిమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం హన్మకొండలోని ఏకశిల ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రవికుమార్ మృతి చెందాడు. తన భర్త మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని, ఆర్థిక, వ్యక్తిగత కారణాలతోనే ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య సుమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విశ్వేశ్వర్ తెలిపారు.

# 29 న వనపర్తి లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అధ్యర్యము లో

●గుర్రం జాషువా 131వ జయంతి వేడుకలు



**వనపర్తి, నేటిధాత్రి:** ప్రముఖ వచన కవి మద్రికంటి నరసింహ గారికి గుర్రం జాషువ సాహిత్య పురస్కార వేడుకలు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అధ్యర్యము లో నిర్వహిస్తామ ని సాహితీ కళ వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు వనపర్తి లోమాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో మాట్లాడారు తన కవిత్వం ద్వారా తెలుగువారిని చైతన్యవంతం చేసిన మహాకవి గుర్రం జాషువా అని సాహితీ కళ వేదిక అనిఅన్నారుఈ నెల 29వ తేదీ మంగళవారం సాయంత్రం 5 గంటలకు వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్.ఎన్.ఆర్ బ్యాంకెట్ హాల్ లో గుర్రం జాషువా 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కోయి కోటేశ్వర్ రావు హాజరవుతారని ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మిమాజీ ఎంపి రావుల చంద్రశేఖర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రిటైర్డ్ పోలీస్ డి ఐ జి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ సర్పంచ్ లు మున్సిపల్ కౌన్సిలర్ లు మాజీ సర్పంచ్ లు కవులు సాహితీ వేత్తలు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.ప్రముఖ వచన కవి మరికంటి నరసింహ గారికి "గుర్రం జాషువా సాహిత్య పురస్కారం" అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.జాషువా సాహిత్యం నేటి యువతకు ఆదర్శమని, ఆయన రచనల్లోని సామాజిక చైతన్యం ఎప్పటికీ నిలిచి ఉంటుందని శంకర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈసమ వేశము లో డాక్టర్ వీరయ్య బుచ్చయ్య గంధం పరం జ్యోతి గట్టు యాదవ్ శ్రీధర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

# 19వ వార్డులో 250 మందికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.



**కోదాడ, నేటిధాత్రి:** అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని పలువురు నాయకులు పేర్కొన్నారు. కోదాడ పట్టణంలోని 19వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ కోట్ల కోటిరెడ్డి ఆధ్వర్యంలో షాప్ నంబర్ 24 వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 250 మంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రేషన్ కార్డు సేవలు నిత్యావసర సరుకుల పొందేందుకు మాత్రమే కాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు కూడా కీలక ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉన్నారు. 19వ వార్డులో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులకు ఒకేసారి స్మార్ట్ రేషన్ కార్డులు అందడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీ వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మనబోయిన వీరబాబు, మారెల్లి వెంకటరెడ్డి, కొనకంటి నాగేశ్వరరావు, లంకెల కుటుంబరెడ్డి, పంతంగి నారాయణ, తూములూరి సీతారామరాజు, టి. నాగేశ్వరరావు, కాంపాటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# గణిత విభాగ ఇన్‌చార్జి అధిపతిగా డాక్టర్ జి. రవికుమార్



**హనుమకొండ, నేటిధాత్రి:** యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్), సుబేదారిలోని గణిత మరియు స్టాటిస్టిక్స్ విభాగం అధిపతిగా డాక్టర్ జి. రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ జి. రవికుమార్ గత 16 సంవత్సరాలుగా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గణిత విభాగంలో అధ్యాపకులుగా సేవలందిస్తున్నారు. విద్యార్థులకు గణిత విద్యను అందించడంతో పాటు విభాగ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను కళాశాల వర్గాలు అభినందించాయి. గణిత విభాగం అధిపతిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి. రవికుమార్‌ను కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ ఎస్.ఎం. రహ్మాన్, గణిత విభాగ అధ్యాపకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఐఐటీ జామ్‌పై విద్యార్థులకు అవగాహన అవసరం!




**డెస్క్, నేటిధాత్రి:** సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం ఐఐటీ జామ్ (జాయింట్ అడ్మిషన్ ఫర్ మాస్టర్స్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య వక్తగా ఐఐటీ మద్రాస్ మెటలర్జీ విభాగం ప్రొఫెసర్ ఆచార్య రవిశంకర్ కొట్టాడా పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఐఐటీ జామ్‌కు విద్యార్థుల సమాచారం తక్కువగా ఉందని, ఈ పరీక్ష ద్వారా ఉన్నత విద్యలో అనేక అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పరీక్షకు ఎలా సిద్ధం కావాలి, ప్రిపరేషన్ విధానం, ముఖ్యమైన తేదీలు, ఫలితాలు, కౌన్సెలింగ్ ప్రక్రియ తదితర అంశాలను వివరించారు. ప్రణాళికాబద్ధమైన సిద్ధత, నిరంతర సాధనతో మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి అధ్యక్షత వహించి, విద్యార్థులు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలను లక్ష్యంగా చేసుకుని తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపల్ ఎస్.ఎం. రెహమాన్, గణిత విభాగాధిపతి డాక్టర్ జి. రవికుమార్, అధ్యాపకులు డాక్టర్ అంజన్ రావు, డాక్టర్ నాగయ్య, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ మంజులతో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...



**మంచిర్యాల, నేటిధాత్రి:** మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ రమేష్ తో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని ఈ క్రమంలో మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అంతర్గత రహదారులు,మురుగు కాలువలు, ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రతిరోజు తడి చెత్త, పొడి చెత్త లను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని,నీటి నిల్వలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని మండలాల తహసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో మ్యాపింగ్ కాని,అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు నోటీసులు జారీ చేసి హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రక్రియలో గ్రామ నక్షాలు,వివిధ రకాల భూముల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. సాదా బైనమా,భూభారతి,రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 22 ఎ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. అనంతరం కాసిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ 2026 హియరింగ్ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని,అంటు వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని,వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రీ సర్వే, భూభారతి,రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం అంశాలపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కేంద్రంలోని హమాలివాడ ప్రాంతంలో వానర సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ భక్తాంజనేయ సాయి గణేష్ మండలి ద్వారా ఏర్పాటుచేసిన వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రవీందర్ నామినేషన్‌పై అభ్యంతరం



●అర్హతలు, అనుమతులపై విచారణ జరపాలి...

●బియ్యంకార్ శ్రీనివాస్...

**సిరిసిల్ల, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ డైరెక్టర్ ఎన్నికల్లో డాక్టర్ గూడూరి రవీందర్ దాఖలు చేసిన నామినేషన్‌పై అభ్యంతరం వ్యక్తమైంది. నామినేషన్‌ను తిరస్కరించి, నిబంధనల ప్రకారం ఆయన అర్హతను పరిశీలించాలని కోరుతూ సొసైటీ మాజీ డైరెక్టర్ బియ్యంకార్ శ్రీనివాస్ శుక్రవారం ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం రవీందర్ హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో.. సిరిసిల్ల రెడ్‌క్రాస్ సొసైటీ కార్యకలాపాల్లో పాల్గొనేందుకు ఉన్నతాధికారుల అనుమతి అవసరమా? అనే అంశాన్ని పరిశీలించాలని శ్రీనివాస్ కోరారు. హుజూరాబాద్ నుంచి సిరిసిల్లకు రాకపోకలు సాగిస్తూ రెడ్‌క్రాస్ సేవలకు అవసరమైన సమయాన్ని కేటాయించే అవకాశం ఉందా? అనే విషయాన్ని కూడా నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో సిరిసిల్లలో రవీందర్ విధులు నిర్వహించిన సమయంలో చోటుచేసుకున్నట్లు పేర్కొన్న వివాదాలు, ప్రస్తుతం విధులకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఫిర్యాదులో కోరారు. హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి, సిరిసిల్లలోని సంబంధిత ప్రైవేట్ ఆసుపత్రుల హాజరు రికార్డులు, ఇతర అధికారిక ఆధారాలను నిబంధనల మేరకు పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని ఎన్నికల అధికారులను కోరారు. రెడ్‌క్రాస్ ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థి అర్హత, విధులు నిర్వహించే సామర్థ్యం, అవసరమైన అనుమతులు తదితర అంశాలను పరిశీలించిన అనంతరం నామినేషన్‌పై నిర్ణయం తీసుకోవాలని శ్రీనివాస్ కోరారు. ఆయన వెంట రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుడు మహమ్మద్ వహీద్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# దీన్‌దయాళ్‌కు భాజపా ఘన నివాళి



**గీసుగొండ, నేటిధాత్రి:** భారతీయ జనసంఘ్ సిద్ధాంతకర్త, ఏకాత్మ మానవతావాద ప్రవక్త పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను బీజేపీ వరంగల్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలోని చివరి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు అందాలనే అంత్యోదయ సంకల్పాన్ని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ బలంగా ప్రతిపాదించారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం, ప్రతిపాదించిన సిద్ధాంతాలు దేశ ప్రగతికి, సమాజ శ్రేయస్సుకు దిశానిర్దేశం చేశాయని అన్నారు. దేశ సమగ్రత, పేదల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యకర్తలు ఆయన ఆశయాలను ఆచరణలో పెడుతూ పార్టీ బలోపేతంతోపాటు సమాజ సేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాది తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి పొనగోటి వెంకట్రావు, కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతికుమార్, ప్రచార కార్యదర్శి అంకాల జనార్దన్, సీనియర్ నాయకులు త్రిలోకేశ్వర్, మాచర్ల దీనదయాళ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రాజ్యాధికార యాత్రలో భాగస్వాములు కావాలి



●టీ ఆర్ పీ జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ...

**మంచిర్యాల, నేటిధాత్రి:** బీసీలకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న చేపట్టిన 'బీసీ రాజ్యాధికార యాత్ర' పాదయాత్రలో పాల్గొనేందుకు మంచిర్యాల జిల్లా నుంచి టీఆర్‌పీ నాయకులు తరలివెళ్లారు. జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ నాయకత్వంలో జిల్లా,మండల స్థాయి నాయకులు పాదయాత్రలో పాల్గొనేందుకు బయలుదేరారు. ఈ సందర్భంగా మహేష్ వర్మ మాట్లాడుతూ.. తెలంగాణ రాజ్యాధికార పార్టీని స్థాపించి బీసీలు,బహుజనుల ఆత్మగౌరవానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల్లో భరోసా కల్పించిన తీన్మార్ మల్లన్న,ప్రస్తుతం చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్ర ద్వారా మరో చారిత్రక ఉద్యమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. బీసీలు, బహుజనులకు రాజ్యాధికారం సాధించి, 'ఎవరెంతో వారికంతా వాటా' అనే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం పనిచేస్తోందని తెలిపారు. బహుజనులు ఐక్యంగా ముందుకు వచ్చి బీసీ రాజ్యాధికార యాత్రలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న బహుజనులు ఐక్యతతో ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. అగ్రవర్ణ రాజకీయ పార్టీలకు, నాయకులకు మద్దతుగా నిలుస్తున్న బీసీ నాయకుల తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలు తమ ఓటు ద్వారా రాజకీయ పార్టీలకు తగిన సమాధానం చెబుతారని పేర్కొన్నారు. ఆత్మగౌరవంతో అధికారాన్ని సాధించి, సమాజంలోని అన్ని వర్గాలకు సముచిత వాటా కల్పిస్తూ నిజమైన ప్రజా రాజకీయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని మహేష్ వర్మ తెలిపారు. సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం బహుజనులంతా ఐక్యంగా కదలాలని ఆయన పిలుపునిచ్చారు.

# పోచమ్మకట్టను సుందరి కరణ





**కొడిమ్యాల, నేటిధాత్రి:** పోచమ్మ కట్టను ఎవరు పట్టించుకోకుండా పోవడంతో కట్ట పైన దట్టమైన చెట్లు పొదలతో ఉండడంతో స్థానిక సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి పోచమ్మ కట్ట పైన ప్రత్యేక దృష్టి పెట్టినారు. వివరాల్లోకెళ్తే జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామం లో సోమవారం రోజున మొదలుపెట్టి పోచమ్మ కట్ట జెసిబి పెట్టి , చెట్ల పొదలను తొలగించి, కట్ట పైన మొరం మట్టి పోయించి మూడు రోజుల నుంచి శ్రమిస్తూ కట్టను సుందరీకరంగా చేసిన సర్పంచ్ తనయుడు బొడ్డేల్లి భరత్, ఉప సర్పంచ్ మహేష్, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు ఉన్నారు.

# గంగదేవిపల్లిలో మాల్దీవుల ప్రతినిధుల పర్యటన

మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధిపై అధ్యయనం...





**గీసుగొండ, నేటిధాత్రి:** మహిళా సాధికారత, ప్రజల భాగస్వామ్యంతో గ్రామీణాభివృద్ధి, స్థానిక పాలనలో గంగదేవిపల్లి అనుసరిస్తున్న విధానాలను తెలుసుకునేందుకు మాల్దీవులకు చెందిన 30 మంది నగర ప్రతినిధులు శుక్రవారం గ్రామంలో అధ్యయన పర్యటన చేపట్టారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ (ఎన్ఐఆర్డిపిఆర్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాయకత్వ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటన జరిగింది. ప్రతినిధులు మహిళా స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాల కార్యకలాపాలను పరిశీలించి సభ్యులతో నేరుగా చర్చించారు. పార్వతి మహిళా పొదుపు సంఘం, అభ్యుదయ గ్రామ సంఘం ద్వారా కొనసాగుతున్న పొదుపు, రుణాల నిర్వహణ, రుణాల వసూలు, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకున్నారు. అంగన్‌వాడీల ద్వారా చిన్నారుల ఆరోగ్యం, పోషణ, స్నేహ సంఘం అందిస్తున్న సేవలు, పాఠశాల అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యాన్ని పరిశీలించారు. గ్రామ సర్పంచ్ కూసం స్వరూప రమేష్, ఉపసర్పంచ్ మేడిద ప్రశాంత్, గ్రామ కమిటీ ప్రతినిధులు గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, కమిటీల పాత్ర, స్థానిక పాలన విధానాలను వివరించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ పి. శ్రీనివాస్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అనిల్, మండల ప్రాజెక్టు మేనేజర్లు ఈశ్వర్, రాజు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ సురేష్ మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. అనంతరం మాల్దీవుల ప్రతినిధులు మాట్లాడుతూ.. తెలంగాణలో మహిళల భాగస్వామ్యంతో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తమకు మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా విద్యార్థులకు దుస్తులు కుట్టించడం, పాఠశాలల అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం, అంగన్‌వాడీల ద్వారా చిన్నారుల ఆరోగ్యం, పోషణపై శ్రద్ధ, పేదలు, అనాథ పిల్లల కోసం గుప్పెడు బియ్యం, పప్పు సేకరణ వంటి కార్యక్రమాలు తమను ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. గంగదేవిపల్లిలో పరిశీలించిన అభివృద్ధి విధానాలు తమ దేశంలో మహిళా అభివృద్ధికి ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమాన్ని కోర్సు డైరెక్టర్ డాక్టర్ అంజన్ కుమార్ భంజా మార్గదర్శకత్వంలో కోర్సు కోఆర్డినేటర్లు అరుణ్‌రాజ్ మాలి, ఆసియా సమన్వయం చేశారు. గ్రామ సంఘం ప్రతినిధులు లావణ్య, పరమేశ్వరి, నవత, వీఓఏ జనార్దన్, పార్వతి మహిళా పొదుపు సంఘం సభ్యులు, గ్రామ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 28న హైదరాబాద్ లో మహాధర్నా విజయవంతం చేయాలి

●కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి...

●మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం...



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో చాలీచాలని వేతనాలతో ఏళ్ల తరబడి పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు,రోగి సంరక్షణ సిబ్బంది,భద్రతా సిబ్బంది, పర్యవేక్షకుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 28న హైదరాబాద్ కోటిలో చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మహాధర్నాకు సంబంధించిన వినతిపత్రాన్ని మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ అశోక్‌కుమార్‌కు కార్మిక సంఘం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎన్నో సంవత్సరాలుగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులకు తగిన వేతనాలు,ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న పడకల వారీ కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి,కార్మికుల ప్రయోజనాలను కాపాడే విధంగా విధానాన్ని మార్చాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల భవిష్య నిధికి యజమాని వాటాను ప్రభుత్వం చెల్లించాలని,ప్రతి కార్మికుడికి ఉద్యోగుల రాష్ట్ర బీమా కార్డు అందించాలని కోరారు. అలాగే ప్రతి కార్మికుడికి రూ. 20 లక్షల ప్రమాద బీమా రక్షణ కల్పించాలని,కనీస వేతనంగా రూ. 26 వేల చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాల నుంచి భవిష్య నిధి,ఉద్యోగుల రాష్ట్ర బీమా పేరుతో కోతలు విధిస్తే వాటిని సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టనున్న మహాధర్నాకు మంచిర్యాల జిల్లాలోని కార్మికులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నరేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు చిప్పకూర్తి కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మధు,జిల్లా కార్యదర్శి ప్రశాంత్,గౌరవ అధ్యక్షుడు యాకూబ్ పాషా, అధ్యక్షుడు చింతం నరసయ్య, రాకేష్,దుర్గం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 2047 నాటికి పునరుత్పాదక ఇంధనమే శరణ్యం

●ఘనంగా జిల్లాస్థాయి జాతీయ సైన్స్ సెమినార్ – 2026





**వరంగల్ /నర్సంపేట, నేటిధాత్రి:** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి జాతీయ సైన్స్ సెమినార్–2026 శుక్రవారం మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ ఏడాది అంశం "ఇండియన్ ఎనర్జీ బాస్కెట్ 2047: అవకాశాలు – సవాళ్లు'' అనే అంశంపై వరంగల్ జిల్లాలోని వివిధ మండలాల నుండి వివిధ యాజమాన్యాలకు చెందిన 18 పాఠశాలల విద్యార్థులు తమ ప్రజెంటేషన్లు ఇచ్చారు.

ప్రస్తుత మనం ఎక్కువగా ఆధారపడుతున్న శిలాజ ఇంధనాల అత్యధిక వాడకం జరుగుతున్న ప్రస్తుత పరిస్థితి నుండి 2047 నాటికి 50 శాతం పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్ వైపు మారాల్సిన ఆవశ్యకతను ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మరియు చార్టుల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమం జిల్లా సైన్స్ అధికారి సురేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంధన భద్రత అనేది దేశ ఆరోగ్య భద్రత వంటిదే. మన చమురు మీద దిగుమతి ఆధారపడటాన్ని తగ్గించడానికి సౌరశక్తి, గ్రీన్ హైడ్రోజన్ వంటి స్వదేశీ ఇంధన వనరులను ప్రోత్సహించడం అత్యవసరం. విద్యార్థులు చెప్పిన పరిష్కారాలు ఆలోచింపజేసేలా ఉన్నాయి అని వివరించారు. జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి మహేష్ నాయక్ మాట్లాడుతూ 2047 నాటికి విద్యుత్ డిమాండ్ మూడు రెట్లు పెరుగుతుందాని, దాన్ని కేవలం బొగ్గుతో తీర్చలేం కావున కాలుష్యాన్ని తగ్గిస్తూ, వాతావరణ మార్పులను ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపు, ఎలక్ట్రిక్ వాహనాలు, ఇంధన సామర్థ్యం గురించి ఆలోచించాలి అన్నారు. ఈ సెమినార్ ఆ దిశగా విద్యార్థుల్లో చైతన్యం నింపిందని అన్నారు. మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని వారు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి వేదికలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుతాయని అన్నారు. ఈ సెమినార్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామునూరు క్యాంప్ కు చెందిన సహస్ర (గైడ్ టీచర్ అనితా లత) మొదటి బహుమతి గెలుచుకోగా, తెలంగాణ మోడల్ పాఠశాల, వంచనగిరికి చెందిన హుమేరా ఫిర్దౌస్ (గైడ్ టీచర్ డాక్టర్ సీ. హెచ్ రవి) ద్వితీయ బహుమతిని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుల్లికుంట కు చెందిన ఎ. నైషిక (గైడ్ టీచర్ సీ. హెచ్ కృష్ణా రెడ్డి) తృతీయ బహుమతి గెలుచుకున్నారు. కాగా, నర్సంపేట కు చెందిన అక్షర ఉన్నత పాఠశాల విద్యార్థిని హరిప్రియ (గైడ్ టీచర్ గౌతమ్), ప్రభుత్వ ఉన్నత పాఠశాల మట్టెవాడ కు చెందిన సి హెచ్ రశ్విత (గైడ్ టీచర్ ప్రభాకర్) లు కన్సోలేషన్ బహుమతులను గెలుచుకున్నారు. జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి ఈ నెల 29 న, ఎస్.సి.ఇ.ఆర్.టి, హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి సెమినార్ లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ తరపున షీల్డ్ లు బహుకరించారు. జిల్లా విద్యాశాఖ తరపున విద్యార్థులకు మరియు గైడ్ టీచర్లకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమ నిర్వహణలో సైన్స్ టీం సభ్యులు రాంగోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, వాసుదేవరెడ్డి, శ్రవణ్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కోడలిపై అత్త దాష్టీకం!

●పోలీసుల ముందే కోడలు, మనవరాలిని ఇంట్లో బంధించి తాళం...
●నాలుగు రోజులుగా నిర్బంధంలో తల్లీకూతుళ్లు...
●ఆకలితో కళ్లు తిరిగి పడిపోయిన తేజస్విని...
●అదనపు కట్నం కోసం గతంలోనూ వేధింపులు...
●అత్త, భర్తపై కేసు పెట్టిన జయశ్రీ...
●మహిళా సంఘాల ధర్నాతో గతంలో రాజీ...
●కోడలికి ఇల్లు, దుకాణం రాసిచ్చిన మీరాబాయి...
●పదేళ్ల తర్వాత మళ్లీ ఇంటి నుంచి గెంటివేత...
●సామాను తరలించేందుకు గుర్తుతెలియని వ్యక్తులతో యత్నం...
●అడ్డుకున్న జయశ్రీ.. 112కు ఫోన్...
●పోలీసుల సమక్షంలోనే తాళం వేసిన అత్త...
●న్యాయం జరగకుంటే ఆత్మహత్యే శరణ్యమంటున్న బాధితులు...
●ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని వేడుకోలు...





**హన్మకొండ, నేటిధాత్రి:** హన్మకొండలో మానవత్వం మంటగలిసిన ఘటన చోటుచేసుకుంది. వందల కోట్ల ఆస్తి ఉన్న కుటుంబానికి చెందిన కోడలు, మనవరాలు నాలుగు రోజులుగా ఇంట్లోనే నిర్బంధంలో ఉండాల్సిన దుస్థితి నెలకొంది. పోలీసుల సమక్షంలోనే అత్త కోడలు జయశ్రీ, మనవరాలు తేజస్వినిని ఇంట్లో బంధించి తాళం వేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. నాలుగు రోజులుగా తిండి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తేజస్విని ఆకలితో కళ్లు తిరిగి పడిపోయిందని వారు వాపోతున్నారు.

**●2003లో వివాహం.. ఇద్దరు పిల్లలు....** హన్మకొండ 52వ డివిజన్ రాంనగర్‌కు చెందిన గూడూరు మీరాబాయి కుమారుడు రాధాకృష్ణకు వరంగల్ రంగశాయిపేటకు చెందిన సంఘ సంజయ్ కుమార్తె జయశ్రీతో 2003లో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వివాహ సమయంలో రూ.20 లక్షల కట్నంతో పాటు ఇతర లాంఛనాలను జయశ్రీ తల్లిదండ్రులు సమకూర్చినట్లు బాధితులు తెలిపారు. ఆ డబ్బులతోనే రాంనగర్‌లో మీరాబాయి ఇల్లు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఇంట్లోనే జయశ్రీ దంపతుల కాపురం కొనసాగింది. వీరికి కార్తికేయ (22), తేజస్విని (16) సంతానం.

**●అదనపు కట్నం కోసం వేధింపులు...** కొన్నేళ్ల తర్వాత అత్త మీరాబాయి, భర్త రాధాకృష్ణ అదనపు కట్నం కోసం తనను వేధించారని జయశ్రీ ఆరోపించారు. గృహహింసకు పాల్పడ్డారంటూ అత్త, భర్తపై కేసు కూడా పెట్టినట్లు తెలిపారు. అనంతరం మహిళా సంఘాల ఆధ్వర్యంలో భర్త ఇంటి ఎదుట ధర్నా నిర్వహించారు. అక్కడికి వచ్చిన సుబేదారి పోలీసులు ఇరువర్గాల మధ్య రాజీ కుదిర్చినట్లు బాధితులు తెలిపారు.

**●కోడలికి ఇల్లు, దుకాణం రాసిచ్చి..** రాజీ సమయంలో రాంనగర్‌లోని ఇంటితో పాటు హన్మకొండ చౌరస్తా వద్ద ఉన్న దుకాణాన్ని కూడా కోడలు జయశ్రీ పేరున మీరాబాయి రాసిచ్చినట్లు బాధితులు పేర్కొన్నారు. ఈ రాజీ అనంతరం సుమారు పదేళ్లపాటు సమస్య లేకుండా ఉన్నప్పటికీ.. మళ్లీ అత్త, భర్త వేధింపులు మొదలయ్యాయని తెలిపారు.

**●ఇంట్లో నుంచి గెంటివేత..** ఈ నెల 22న మీరాబాయి తన కుమార్తెలు, అల్లుళ్లతో కలిసి గుర్తుతెలియని వ్యక్తులను తీసుకొచ్చి ఇంట్లోని సామాను తరలించేందుకు ప్రయత్నించినట్లు జయశ్రీ ఆరోపించారు. దీనిని ఆమె, కుమార్తె తేజస్విని అడ్డుకున్నారు. దీంతో జయశ్రీ డయల్ 112కు ఫోన్ చేశారు. పోలీసులు అక్కడికి చేరుకున్నప్పటికీ.. వారి సమక్షంలోనే మీరాబాయి తల్లీకూతుళ్లను ఇంట్లో బంధించి తాళం వేసి వెళ్లిపోయినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.

**●నాలుగు రోజులుగా నరకయాతన...** అప్పటి నుంచి తల్లీకూతుళ్లు ఇంట్లోనే బందీలుగా ఉన్నారని, నాలుగు రోజులుగా సరైన ఆహారం లేక అలమటిస్తున్నామని తెలిపారు. తిండి లేక తేజస్విని కళ్లు తిరిగి పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా పోలీసులు, అధికారులు స్పందించకపోవడం దారుణమని బాధిత కుటుంబం వాపోయింది.

**●ఆత్మహత్యే శరణ్యమంటూ ఆవేదన....** వందల కోట్ల ఆస్తి ఉన్నప్పటికీ తాము అనాథలుగా రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని జయశ్రీ, తేజస్విని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యమంటూ పురుగుమందు డబ్బాలు, పెట్రోలు సీసాలతో ఇంట్లోనే బాధితులు ఆవేదన వ్యక్తం చేసినట్లు స్థానికులు తెలిపారు.

**●ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలి....** పోలీసుల సమక్షంలోనే తాళం వేసిన ఘటనపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని కాలనీవాసులు కోరుతున్నారు. నాలుగు రోజులుగా నిర్బంధంలో ఉన్న తల్లీకూతుళ్లను వెంటనే బయటకు తీసి రక్షణ కల్పించాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, పాత్రికేయులు బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరుతున్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యం

●ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...



**వర్ధన్నపేట, నేటిధాత్రి:** పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని రెండో డివిజన్ గుండ్లసింగారంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్మించిన నూతన గృహాన్ని ఆయన ప్రారంభించారు. గుండ్లసింగారానికి చెందిన మాదాసి దయాకర్--సుజాత దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తికావడంతో ఎమ్మెల్యే స్వయంగా గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఇంటిని ప్రారంభించారు. దంపతులకు శుభాకాంక్షలు తెలిపి, కొత్త ఇంటిలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు ఎంతో ముఖ్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. తమకు సొంత ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించిన ప్రభుత్వానికి, ఇంటి నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు దయాకర్--సుజాత దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెండో డివిజన్ అధ్యక్షుడు పుట్ట తిరుపతి, వర్ధన్నపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడిపె జీవన్, వంగపహాడ్ మాజీ పీఏసీఎస్ చైర్మన్ అనిల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ జోరిక డిన్న, డివిజన్ ప్రధాన కార్యదర్శి వంశీ, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం నిర్వహణ

●చైర్‌పర్సన్ ముత్యాల కుమారస్వామి గౌడ్....
●దుగ్గొండి పీఏసీఎస్ ఆధ్వర్యంలో అర్ధ వార్షిక మహాజన సభ...





**దుగ్గొండి, నేటిధాత్రి:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో రైతాంగ సంక్షేమానికి, వ్యవసాయ రంగాభివృద్ధికి కృషి చేస్తున్నామని ప్రాథమిక సహకార సొసైటీ చైర్‌పర్సన్, రిటైర్డ్ ఏసీపీ ముత్యాల కుమారస్వామి గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం దుగ్గొండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సంఘం అర్ధ వార్షిక మహాజన సభ సమావేశం చైర్‌పర్సన్ ముత్యాల కుమారస్వామి అధ్యక్షతన అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కుమారస్వామి మాట్లాడుతూ... రైతన్నలకు అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులను వేళకు అందిస్తూ సంఘాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. సొసైటీ ద్వారా అందుతున్న వివిధ రకాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ మహాజన సభలో సొసైటీ డైరెక్టర్లు కోరికల ప్రశాంత్, జంగిలి రవి, తొగరు రామన్న, కొలగాని రవి, నాగుర్ల సునీత, పిండి అశోక్, భూతం కుమారస్వామి, మామిడిపెల్లి భాగ్య, మాచపాటి సారయ్య, రైతులు తంకేశి రమేష్, తంకేశి రాజకుమార్, అపరాధపు కుమారస్వామి, కొమ్ము లక్ష్మయ్య, గైని భాస్కర్ సొసైటీ ముఖ్య నిర్వహణ అధికారి ఆర్లెల్లి బుచ్చయ్య గౌడ్, సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సిఐ,ఎస్ఐ లను సన్మానించిన కల్లుగీత కార్మికులు



**నడికూడ, నేటిధాత్రి:** నడికూడ మండల గౌడ సంఘం అధ్యక్షులు పోశాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఆప్కారి డిపార్ట్మెంట్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ గురువయ్య, ఎస్ఐ సాయిబాబా లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువల తో సన్మానించటం జరిగింది.
వారితో కళ్ళు గీత కార్మికుల పింఛన్ల గురించి మాట్లాడి వారికి కావలసిన సొసైటీ సభ్యత్వం ఆన్ లైన్ లో వాటిని ఇవ్వగలరని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల తిరువతి గౌడ్,ముక్కెర రాజ్ గౌడ్ పాల్గొన్నారు

## క్యాంపు కార్యాలయంలో కోలాహలం 211 మందికి ఇళ్ల మంజూరు పత్రాలు అందచేత

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ, నేటిధాత్రి:** కోదాడ పట్టణంలోని అర్హులైన పేదల సొంతింటి కల సహకారమైంది. పట్టణ పరిధిలోని 35 వార్డులకు చెందిన 211 మంది లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల మంజూరు పట్టాలను పంపిణీ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలకు గూడు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. పట్టణంలోని 35 వార్డుల్లో పూర్తి పారదర్శకంగా ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు ఆమె పేర్కొన్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని స్థితిలో ఉన్న పేదలకు ఈ పట్టాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. తమ సొంతింటి కలను నిజం చేసినందుకు ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వార్డు కౌన్సిలర్లు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వనపర్తి ప్రభుత్వ ఫార్కులో వినాయకుడి కరెన్సీ నోట్ల దండను వెళములో కైవసం చేసుకున్న నాగరాజు



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి ప్రభుత్వ పార్కులో వినాయకుడి కరెన్సీ నోట్ల దండను వేలంలో కైవసం చేసుకున్న హోల్ సేల్ వ్యాపారి నాగరాజ్ వనపర్తి జిల్లా కేంద్రం గాంధీ చౌక్ దగ్గర సీనియర్ జర్నలిస్ట్ నాగబంది వెంకటరమణ ఇంటి ముందర ప్రభుత్వ పార్కులో వినాయకుడిని కమిటీ వారు ఏర్పాటు చేశారు తొమ్మిది రోజులపాటు వినాయకుడి పూజలు అందుకున్న కరెన్సీ నోట్లను వనపర్తి హోల్సేల్ కిరాణం వ్యాపారి పలాది నాగరాజ్ కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలంపాటలో దాదాపు 20వేల 2 రూపాయలకు వినాయకుడి కరెన్సీ నోట్ల హారం దక్కించుకున్నానని సంతోషం వ్యక్తం చేశారు ఆయన కుమారుడు వర్తక సంఘం అధ్యక్షులుపాలాది సుమన్ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని నోట్ల హారాన్ని వినాయక కమిటీ వారిచే అందుకున్నారు

## ఆరోగ్యకర భవిష్యత్తుకు ఫార్మసిస్టులే సారధులు డాక్టర్ హారిక



**చర్ల, నేటిధాత్రి:** ప్రపంచ ఫార్మసీ దినోత్సవం సందర్భంగా నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చర్ల నందు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సెలబ్రేషన్ చేయడం జరిగింది ఈ సంవత్సర ప్రపంచ ఫార్మసీ దినోత్సవ నినాదం ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ఫార్మసిస్టుల సాధికారత అని డా హారిక తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ హారిక మాట్లాడుతూ ఫార్మసిస్ట్ డాక్టర్ – రోగి మధ్య వారధిగా ఉంటూ సరైన మందులు సరైన మోతాదులో ఇవ్వడంలో ఫార్మసిస్ట్ పాత్ర కీలకం మందుల వల్ల వచ్చే దుష్ప్రభావాలను గుర్తించడం మందుల నిల్వ గడువు పర్యవేక్షణ చేయడం ప్రజలకు అవగాహన కల్పించి యాంటీబయాటిక్స్ వాడకం డెంగ్యూ మలేరియా బీపీ షుగర్ వ్యాధులపై ప్రజలకు కౌన్సెలింగ్ ఇవ్వడం ప్రభుత్వ సేవల్లో పీహెచ్సి స్థాయిలో ఉచిత మందుల పంపిణీని పారదర్శకంగా ప్రజలకు అందించడంలో ముందుంటారు ఫార్మసిస్టులు లేకుండా ఆరోగ్య వ్యవస్థ అసంపూర్ణమని వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ బిఎస్కె డాక్టర్ స్ఫూర్తి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామలక్ష్మి ఫార్మసిస్ట్ నరసింహరావు ఆర్బిఎస్ కె ఫార్మాసిస్ట్ దర్గా నర్సింగ్ ఆఫీసర్ సుశీల ఉమ లాబ్ టెక్నీషియన్ గోపి ఆర్బిఎస్కే ఏఎన్ఎమ్ భారతి కామాటి స్వరూప ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఏడిఏ అవినాష్ వర్మ ఆకస్మిక తనిఖీ



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలోని ఎరువుల డీలర్ అవుట్‌లెట్లను ఏడీఏ పార్కల్ అవినాష్ వర్మ, ఎం.ఏ.ఓ. మార్క ప్రియదర్శిని కలిసి తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఏడీఏ మాట్లాడు తూ రైతులందరూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారా అవసరమైన అన్ని రకాల ఎరువులను ముందుగానే బుక్ చేసుకోవాలని సూచిం చారు. డీలర్లు తప్పనిసరిగా క్యూఆర్ కోడ్ తీసుకువ చ్చిన రైతులకే ఎరువులు విక్రయించాలని ఆదేశించా రు. అలాగే ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ చిల్లర ధరకే విక్రయిం చాలని, రైతుల నుంచి అద నపు మొత్తాన్ని వసూలు చేయరాదని డీలర్లకు సూచించారు. ప్రతి డీలర్ దుకాణంలో అందుబాటులో ఉన్న ఎరువుల రకం, నిల్వ పరిమాణం, ధరలకు సంబంధించిన స్టాక్ బోర్డు లను స్పష్టంగా ప్రదర్శించా లని ఆదేశించారు. స్టాక్ బోర్డులను ప్రతిరోజూ తాజా సమాచారంతో నవీకరిం చాలని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి నిబంధనల ఉల్లంఘన జరిగినా తీవ్రంగా పరిగ ణించి, సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటా మనిహెచ్చరించారు. ఎరువుల కొనుగోలులో రైతులకు ఏవైనా ఇబ్బం దులు ఎదురైతే,వారు సంబంధిత వ్యవసాయ అధికారిని సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. అందిన ఫిర్యాదులపై విచారణ జరిపి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుం టామని తెలిపారు.

## అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలి



●జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య....

**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రజలకు నిరంతరం శుద్ధమైన త్రాగునీటిని అందించే లక్ష్యంతో చేపట్టిన అమృత్ 2.0 పథకం పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకంలో భాగంగా నస్పూర్‌లోని ఆర్‌కే-6 వద్ద నిర్మిస్తున్న 1 వేయి కిలోలీటర్ల సామర్థ్యం గల ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్,హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్మిస్తున్న 1 వేయి 500 కిలోలీటర్ల సామర్థ్యం గల ఈ.ఎల్.ఎస్.ఆర్. నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పనులను నిర్దేశిత ప్రమాణాలు,నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. పనులలో జాప్యం లేకుండా అదనపు కార్మికులను సమీకరించి,శ్రామిక బలాన్ని పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన త్రాగునీటి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. అనంతరం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భావన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అధికారులు, ఎల్.పి.జి. డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు,వసతి గృహాలకు ఎల్.పి.జి. గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం వినియోగదారుల ఈ-కెవైసి ప్రక్రియను పూర్తి చేయాలని, నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేసేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు: మంత్రి ఉత్తమ్

●కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు...
●రాష్ట్రంలో మొత్తం 1.06 కోట్ల రేషన్ కార్డులు---3.42 కోట్ల మందికి ఆహార భద్రత...



**కోదాడ, నేటిధాత్రి:** 27, 28 తేదీల్లో హుజూర్‌నగర్, మిర్యాలగూడ, సూర్యాపేటలో మంత్రి ఉత్తమ్ విస్తృత పర్యటనసూర్యాపేట, నేటి ధాత్రి : రాష్ట్రంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న గత బీఆర్ఎస్---అప్పటి టీఆర్ఎస్---ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయకుండా పేద, మధ్యతరగతి కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని రాష్ట్ర నీటిపారుదల, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కొత్తగా కుటుంబాలు ఏర్పడినప్పటికీ, కుటుంబ సభ్యుల సంఖ్య పెరిగినప్పటికీ, లక్షలాది మంది అర్హులు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ గత ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆహార భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తాను పౌర సరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా చేపట్టామని చెప్పారు. 2025 జనవరి 1 నాటికి రాష్ట్రంలో 89,95,282 రేషన్ కార్డులు ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 16,32,810 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేశామని తెలిపారు. ఈ కొత్త కార్డుల ద్వారా మరో 61,09,544 మందికి ఆహార భద్రత కల్పించామని పేర్కొన్నారు. పాత, కొత్త కార్డులు కలిపి ప్రస్తుతం తెలంగాణలో మొత్తం 1,06,28,092 రేషన్ కార్డులు ఉన్నాయని, వీటి ద్వారా 3,42,57,109 మంది ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని వివరించారు. రాష్ట్రంలోని దాదాపు ప్రతి కుటుంబానికీ ఆహార భద్రత కల్పించే స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రేషన్ కార్డు అనేది కేవలం బియ్యం పొందడానికి ఉపయోగపడే పత్రం మాత్రమే కాదని, పేద కుటుంబాలకు ఆహార భద్రతతోపాటు అనేక సంక్షేమ పథకాలను అందించే కీలకమైన ఆధారమని చెప్పారు. ప్రతి అర్హ కుటుంబానికీ రేషన్ కార్డు అందించాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులందరికీ ప్రతి వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. పేద ప్రజలు కూడా గౌరవంగా నాణ్యమైన బియ్యం తినాలన్న ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా సుమారు 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ భారీ సంక్షేమ కార్యక్రమంలో భాగంగానే తన సొంత నియోజకవర్గమైన హుజూర్‌నగర్‌తోపాటు పొరుగున ఉన్న మిర్యాలగూడ నియోజకవర్గంలోనూ లబ్ధిదారులకు రేషన్ కార్డులను స్వయంగా పంపిణీ చేయనున్నట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 27, ఆదివారం ఉదయం మంత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరి నేరేడుచర్లకు చేరుకుంటారు. అక్కడ పాలకీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేస్తారు. అనంతరం పాలకీడు మండలం ముసిఒడ్డు సింగారం గ్రామంలో రూ. 1.80 కోట్లతో నిర్మించిన ముసిఒడ్డు సింగారం--రోళ్లవారిగూడెం బీటీ రోడ్డును ప్రారంభిస్తారు. హుజూర్‌నగర్ పట్టణంలో జరిగే కార్యక్రమంలో హుజూర్‌నగర్ పట్టణం, మండలంతోపాటు మఠంపల్లి మండలానికి చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తారు. అనారోగ్యం, ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసాగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. తదుపరి మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామంలో రూ. 2.80 కోట్లతో నిర్మించిన వంతెనను ప్రారంభిస్తారు. కప్పలకుంట తండాలో రూ. 30 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ, విలేజ్ ఆర్గనైజేషన్ భవనాలు, వెల్లటూరు ఆర్ అండ్ ఆర్ కాలనీలో రూ. 10 లక్షలతో, వేపల మాధవరంలో రూ. 10 లక్షలతో నిర్మించిన విలేజ్ ఆర్గనైజేషన్ భవనాలను ప్రారంభిస్తారు. మేళ్లచెరువులో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలువపై రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మించిన మూడు వంతెనలను మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తారు. చింతలపాలెం మండలం కొత్తగూడెం, గాంధీనగర్ తండాల్లో ఒక్కొక్కటి రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభిస్తారు. సెప్టెంబర్ 28, సోమవారం గరిడేపల్లి మండలం కొండాయిగూడెంలో రూ. 10 లక్షలతో నిర్మించిన మహిళా స్వయం సహాయక సంఘం భవనాన్ని, రెగ్యులగడ్డ తండాలో రూ. 30 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ, స్వయం సహాయక సంఘం భవనాలను మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చేరుకుని అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తారు. ఈ రెండు రోజుల పర్యటనలో మొత్తం రూ. 8.90 కోట్ల విలువైన రహదారులు, వంతెనలు, గ్రామపంచాయతీ, విలేజ్ ఆర్గనైజేషన్, స్వయం సహాయక సంఘాల భవనాలను మంత్రి ప్రారంభించనున్నారు. గ్రామీణ రహదారులు, రవాణా సౌకర్యాలు, మహిళా సంఘాల మౌలిక వసతులు, గ్రామ పరిపాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ఈ అభివృద్ధి పనుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మిర్యాలగూడ కార్యక్రమం అనంతరం మంత్రి సూర్యాపేటకు చేరుకుని భారత ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహార శైలికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించే నిరసన కార్యక్రమంలో పాల్గొంటారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉండాలంటే ఎన్నికల సంఘం పూర్తి నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ఓటుకు సమానమైన విలువ ఉందని, ప్రజల ఓటు హక్కును, ఎన్నికల ప్రక్రియ పవిత్రతను కాపాడటం ప్రతి ప్రజాస్వామ్యవాది బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ సంస్థలు అధికార పార్టీలకు అనుకూలంగా కాకుండా దేశ ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ఓటు హక్కును రక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ చేపట్టే పోరాటంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# రోడ్డు పనులను వేగవంతం చేయాలి

**అధికారులను ఆదేశించిన రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి...**



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిపాలిటీ లో రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, శుక్రవారం కేసముద్రం మండలంలోని ఇటీవలే మరణించిన మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాదారపు సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది, అనంతరం తిరుగు ప్రయాణంలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు విస్తరణ పనులను పరిశీలించడం కోసం కొంత సమయాన్ని కేటాయించడం జరిగింది . ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మున్సిపల్ అధికారులను అలాగే ఆర్ అండ్ బి అధికారులను రోడ్డు విస్తరణ విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వారు అధికారులతో మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులలో వేగవంతం చేయాలని పనులలో నాణ్యత పెంచి ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి బాధ్యతగా పనులు పూర్తి చేయాలని అలాగే రోడ్డు విస్తరణలో ముఖ్యంగా కేసముద్రం విలేజ్ లో ఇళ్ల తొలగింపు కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని అవసరమైతే పనివాళ్లను పెంచుకొని పనులు వేగం పెంచాలని మున్సిపల్ అధికారిని ఆదేశించడం జరిగింది. అలాగే రోడ్డు పనులు నిర్మిస్తున్న కాంట్రాక్టర్ పనులను పరిశీలించి ఎక్కడ నాణ్యత లోపాలు జరగవద్దని ప్రతిదీ క్షుణ్ణంగా పరిశీలించాలని. అలాగే సెంటర్ లైటింగ్ పనులను పరిశీలించి లైటింగ్ పోల్లను బిగించడంలో నిర్లక్ష్యం వహించవద్దని ప్రతి పనిలోనూ అందరూ వేగంగా పనులు చేసి పూర్తి చేసుకోవాలని అటు అధికారులను ఇటు స్థానిక కాంగ్రెస్ నాయకులను కౌన్సిలర్లను దగ్గరుండి పనులు వేగంగా చేయాలని ఆదేశించడం జరిగింది.

# మృతుని కుటుంబానికి కౌన్సిలర్ ఆకుల లావణ్య శ్రీధర్ చేయూత

**బియ్యం, నిత్యావసర సరుకులు, రూ.1,000 ఆర్థిక సాయం అందజేత....**



**పరకాల, నేటిధాత్రి:** పరకాల మున్సిపాలిటీ 12వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన లక్ష్మణ సూర్యం కుటుంబాన్ని 12వ వార్డు కౌన్సిలర్ ఆకుల లావణ్య శ్రీధర్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి,వారి కష్టకాలంలో అండగా నిలిచారు. ఈ సందర్భంగా కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులతో పాటు 1,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అవసరమైన సమయంలో తనవంతు సహాయం అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పిట్ట కిషోర్, లక్ష్మణ సురేష్, శ్రీనివాస్, శివకుమార్, రాజు, రాజేష్, సురేష్, వంశీ, శంకర్‌తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అందించిన సహాయంపై వార్డు ప్రజలు అభినందనలు తెలిపారు.

# నీట్‌లో 600వ ర్యాంకు.. వైద్య విద్యకు హిమబిందు ఎంపిక

**విద్యార్థినిని అభినందించిన మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి**



**వర్ధన్నపేట, నేటిధాత్రి:** కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి అన్నారు. వర్ధన్నపేట పట్టణానికి చెందిన దాసరి భిక్షపతి-సుజాత దంపతుల కుమార్తె దాసరి హిమబిందు నీట్ పరీక్షలో 600వ ర్యాంకు సాధించి, వరంగల్ కాకతీయ వైద్య కళాశాలలో వైద్య విద్యకు ఉచిత సీటు సాధించింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి,శ్రీసుజాత దంపతుల హిమబిందు నివాసానికి వెళ్లి విద్యార్థినితో పాటు ఆమె తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించి అభినందించారు. హిమబిందు వైద్య విద్యలో సీటు సాధించి వర్ధన్నపేటకు గొప్ప పేరు తెచ్చిందని అన్నారు. భవిష్యత్తులో ఉత్తమ వైద్యురాలిగా ఎదిగి సమాజానికి సేవలందించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో బీపీఎస్ డైరెక్టర్ ఐక్యత్తల రాజ్‌కుమార్ యాదవ్, పూజారి శ్రీనివాస్, సురేష్, శంకర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ చైర్మన్‌కు అభినందనలు

**యూత్ కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం...**



**వర్ధన్నపేట, నేటిధాత్రి:** నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఇటీవల నూతనంగా నియామకమైన వర్ధన్నపేట మండల పిఎసిఎస్ చైర్మన్ అబ్బిడి రాజీరెడ్డి ని యూత్ కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం గారు మర్యాదపూర్వకంగా కలిసి ఫ్యాక్స్ చైర్మన్ రాజీ రెడ్డినిని శాలువాతో సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోశాల వెంకన్న గౌడ్, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మరుపట్ల సాయికుమార్, ఎర్ర శ్రీకాంత్, వివిధ గ్రామాల సర్పంచ్ లు:దుబ్బ అంజయ్య,బత్తిని దశరథం మరియు రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కేయూ పార్ట్‌టైం లెక్చరర్స్ అసోసియేషన్ ఎన్నికలు



**హనుమకొండ చౌరస్తా, నేటిధాత్రి:** కాకతీయ యూనివర్సిటీ గెస్ట్‌హౌస్‌లో కాకతీయ యూనివర్సిటీ పార్ట్‌టైం లెక్చరర్స్?? అసోసియేషన్ (కుప్లా) ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అధ్యక్ష పదవికి కె.రాజేందర్, కె.సుభాష్ పోటీ చేయగా మొత్తం 145 మంది ఓటర్లలో 84 మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. కె.రాజేందర్ 64 ఓట్లు సాధించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కె.సుబాష్ 20 ఓట్లు పొందారు. ఫలితాలను ప్రిసైడింగ్ అధికారి డాక్టర్ ఆదిరెడ్డి ప్రకటించారు.నూతన అధ్యక్షుడు కె.రాజేందర్, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ వాణీదేవి, కోశాధికారి టి.మౌనిక , ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.మహేందర్, ఉమెన్ కన్వీనర్ భాగ్యమ్మ ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

# ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు.



**కొడిమ్యాల, నేటిధాత్రి:** ఎస్జీఎఫ్ అండర్ 14, 17 కబడ్డీ, ఖోఖో,వాలీబాల్, అథ్లెటిక్స్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థుల జాబితాను ఎస్జీఎఫ్ జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల చైర్మన్ ,ఎంఈఓ ఐత శ్రీనివాస్, కన్వీనర్ ,పిడి బూట్ల రాజమల్లయ్యలు శుక్రవారం విడుదల చేశారు. ఎస్జీఎఫ్ కొడిమ్యాల మండల స్థాయి పోటీలు స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో సెప్టెంబర్ 19 నుండి 22 వరకు గత 4 రోజుల పాటు నిర్వహించగా ఈ పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. సెప్టెంబర్ 26 శనివారం రోజున కోరుట్ల మినీ స్టేడియంలో నిర్వహించే కబడ్డీ అండర్ 14 బాలికల విభాగంలో గౌతమి, కవిత, హారిక, సాన్విత, సహస్ర, సాయి కీర్తన, అనన్య, శివ పృథ్వి, కీర్తన, వర్షిత, పూర్ణిమ, నర్మద. కబడ్డీ అండర్ 17 బాలికల విభాగంలో అనురాధ, మధుప్రియ, శాశ్వత, వైష్ణవి, హర్షిని, సాదియా, ప్రత్యూష, ప్రవళిక, మనస్విక, సింధు, నిత్య, నిత్యశ్రీ లుఎంపిక కాగా కోకో అండర్ 14 బాలికల విభాగంలో రూప, అశ్విత, నర్మద, లహరిక, గౌతమి, హారిక, శ్రీలేఖ, కవిత, సుభాషిక, వర్షిక, శ్రీ శ్రుతిక, హదీనా. అండర్ 17 బాలికల విభాగంలో కోకో, అభినయ శ్రీ, సాత్విక, లహరి, మనస్విక, మాధవి, రమ్య, హర్షిని, హారిక, సామ నిషాద్, అశ్విని, శ్రీయుత, సింధు లు ఎంపికయ్యారు.27 న ఆదివారం నిర్వహించే అండర్ 14 బాలుర కబడ్డీ విభాగంలో జశ్వంత్, అశ్విత్, గంగాధర్, విగ్నేష్, అభిలాష్, వర్షిత్, బోయిన సాయి కృష్ణ, జి రాకేష్, రిషి వర్ధన్, అనుదీప్, శ్రీవర్ధన్, హర్షిత్. అండర్ 17 కబడ్డీ విభాగంలో బాలురు మణి తేజ, విశ్వంత్, కార్తీక్, వివేక్, దితిక్, మహీరూప్, కరణ్, కౌశిక్, వర్షిత్, శివ చరణ్, శివమణి, శ్రీజత్. కోకో అండర్ 14 బాలుర విభాగంలో రామ్ చరణ్, త్రిలోచన్, గౌతం కృష్ణ, సాత్విక్, నవదీప్, నవదీపక్, సాయి చరణ్, జశ్వంత్, హర్షవర్ధన్, విగ్నేష్, కార్తీక్, రామకృష్ణ, సన్నిహిత్.17 కోకో బాలుర విభాగంలో మ్యాథ్యూ పాల్, ధనుష్, లక్ష్మణ్, శశాంక్, చరణ్ తేజ, విష్ణువర్ధన్, గ్రీష్మంత్, కార్తీక్, మాధవన్, మణిదీప్, శివమణి,ఆశ్రిత్ లు ఎంపికయ్యారు.ఈనెల 28 సోమవారం నాడు జగిత్యాల జిల్లా కేంద్రం లోని వివేకానంద స్టేడియంలో వాలీబాల్ అండర్ 17 బాలుర విభాగంలో లోకేష్, శివ సాత్విక్, సురేష్, మణి తేజ, విక్రమ్, శశి వర్ధన్, హర్షిత్, హర్ష వర్ధన్, పర్మాన్, సాయి కుమార్, మహీరూప్, శివ తేజ. వాలీబాల్ అండర్ 17 బాలికల విభాగంలో జెస్సీ, మాధుర్య, రచన, పల్లవి, జెవేరియా, రమ్య, దీక్షిత్, మాలతి, అనురాధ, మనస్విన్, అనుహ్య. వాలీబాల్ అండర్ 14 బాలుర విభాగంలో ప్రవీణ్, అనీష్, నవదీప్, వర్షిత్, రామ్ చరణ్, గౌతం కృష్ణ, రామ్ చరణ్, చందు, జశ్వంత్, శ్రీకాంత్, కిషోర్, నిశాంత్. బాలికల విభాగంలో శ్రీ శ్రుతిక, సిరి చందన, అక్షయ, కృపాని, గౌతమి, శ్రీ నిత్య, మేఘన లు ఎంపికయ్యారు. వీరితోపాటు అథ్లెటిక్స్ విభాగంలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 29 న వివేకానంద స్టేడియంలో రిపోర్టర్ చేయాలని ఎస్ జి ఎఫ్ చైర్మన్,కన్వీనర్ అయిత శ్రీనివాస్, బూట్ల రాజమల్లయ్య లు తెలిపారు.

# నూకల నరేందర్ రెడ్డిని పరామర్శించిన తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ సాముల రామిరెడ్డి



**సూర్యాపేట, నేటిధాత్రి:** హుజూర్ నగర్ కు చెందిన నూకల నరేందర్ రెడ్డి సతీమణి నూకల జానకి సెప్టెంబర్ 15న మరణించారు. నూకల జానకి దశదిన కార్యక్రమం శుక్రవారం సెప్టెంబర్ 25న హుజూర్నగర్ లో జరిగింది. ఈ సందర్భంగా నూకల జానకి దశ దిన కార్యక్రమానికి హాజరై జానకి చిత్రపటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ సాముల రాంరెడ్డి తదితరులు. తదుపరి జానకి భర్త నూకల నరేందర్ రెడ్డినీ, జానకి కుమారుడు నూకల సాహిత్ రెడ్డి లతోపాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ సాముల రామిరెడ్డి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టి యు డబ్ల్యూ జే, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు, సీనియర్ జర్నలిస్టులు పులుసు నాగరాజు, షేక్ రషీద్, రెబ్బ విజయ్ కుమార్, జహీర్, రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్‌కు లంచం.. ముగ్గురిపై వేటు

**ఫైలు కదలాలంటే ముడుపులు ఇవ్వాలంటూ వేధింపులు**

**విచారణ తర్వాత ముగ్గురు ఉద్యోగుల సస్పెన్షన్**

**మరో అధికారిణిపై సమగ్ర విచారణకు ఆదేశం**



సూర్యాపేట, నేటిధాత్రి:
పదవీ విరమణ చేసిన ఉద్యోగిణి పింఛను ఫైలు ముందుకు కదలాలంటే లంచం ఇవ్వాలని డిమాండ్ చేసిన ముగ్గురు ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చర్యలు తీసుకున్నారు. ఎస్సీ అభివృద్ధి శాఖకు చెందిన సీనియర్ అసిస్టెంట్ జి.రవివర్మ, జూనియర్ అసిస్టెంట్ బి.యాదగిరి, అటెండర్ బి.రాములను సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

### ఫిర్యాదుతో విచారణ

గత మార్చిలో పదవీ విరమణ చేసిన ఉద్యోగిణికి పింఛను, పదవీ విరమణ ప్రయోజనాల ఫైలు పంపడంలో అధికారులు జాప్యం చేశారు. లంచం ఇస్తేనే ఫైలు ముందుకు పంపుతామని చెప్పడంతో ఆమె కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. విచారణలో విధుల్లో అలసత్వం, బాధ్యతారాహిత్యం ప్రదర్శించినట్లు తేలడంతో ముగ్గురిపై చర్యలు తీసుకున్నారు.
ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ అధికారిణిపై కూడా సమగ్ర విచారణకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజలను, విశ్రాంత ఉద్యోగులను లంచాల కోసం వేధిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు.

# అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు

**దళితులకు భూముల పంపిణీ నిర్ణయంపై సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు**

**పెండింగ్ భూ సమస్యలు పరిష్కరించి.. అసలు హక్కుదారులకు న్యాయం చేయాలి - డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**

హనుమకొండ, నేటిధాత్రి:
అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించడం, అర్హులైన దళితులకు భూములు పంపిణీ చేయాలనే నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ మాదిగ హక్కుల దండోరా, దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ సర్కిల్‌లో కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు.

### భూ హక్కులు.. ఆత్మగౌరవానికి ప్రతీక

కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాదిగ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించడం దళిత కుటుంబాల భూ హక్కులు, ఆత్మగౌరవం, ఆర్థిక భద్రతకు ఎంతో కీలకమని అన్నారు.

### పెండింగ్ సమస్యలకు పరిష్కారం

గత ప్రభుత్వాల కాలంలో వివిధ కారణాలతో దళిత కుటుంబాల భూములకు సంబంధించి ఏర్పడిన సమస్యలను సమగ్రంగా పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం చేయాలని కోరారు. దళితుల భూములకు సంబంధించిన పెండింగ్ సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

### అసలు హక్కుదారులకు భూములు

దళితుల భూములు అన్యాయంగా ఇతరుల పేర్లకు మారినట్లు విచారణలో తేలితే.. వాటిని అర్హులైన అసలు



హక్కుదారులకు తిరిగి అందించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. భూ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ధన్యవాదాలు తెలిపారు.

### తనఖా రుణాలు పునరుద్ధరించాలి

అసైన్‌మెంట్ చట్టం–1977 ప్రకారం తనఖా రుణాల సౌకర్యాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. దళితుల భూ హక్కులు, సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం చేపట్టే చర్యలకు తమ మద్దతు ఉంటుందని రాజేందర్ సురేష్ బాబూరావు తెలిపారు. కార్యక్రమంలో చుంచు రాజేందర్, మాదాసు సురేష్, మన్నే బాబురావు, రామచందర్, కేడేల ప్రసాద్, స్వామి, మందవీరస్వామి, రవీందర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత చాటిన తెలంగాణ..

**రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంతంగా గణేష్ నిమజ్జనాలు..!**



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రవ్యాప్తంగా గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా సాగుతున్నాయని డీజీపీ సి.వి. ఆనంద్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం డిజిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలంగాణ ప్రజానీకం ఐక్యత చాటిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం నిమజ్జన ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, ఇప్పటివరకు జరిగిన నిమజ్జనాల వివరాలను ఆయన వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా గణేష్ పోర్టల్‌లో 1.24 లక్షల విగ్రహాలు నమోదయ్యాయని, గతేడాది 1.15 లక్షల ఉండగా.. ఈసారి సంఖ్య పెరిగిందని డీజీపీ తెలిపారు.
గణేశ్ నిమజ్జనోత్సవాలపై డీజీపీ సీవీ ఆనంద్ కీలక విషయాలు పంచుకున్నారు. ప్రజా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల వివరాలను పోర్టల్‌లో నమోదు చేసినట్లు డీజీపీ తెలిపారు. అపార్ట్‌మెంట్లు, ఇళ్లు, వ్యక్తిగత ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను కలిపితే రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3.5 నుంచి 4 లక్షల వరకు ఉండే అవకాశం ఉందని ఆయన అన్నారు. శుక్రవారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 88 వేల విగ్రహాల నిమజ్జనం పూర్తయిందని డీజీపీ తెలిపారు. శనివారం ఉదయానికి మిగతా విగ్రహాలు గంగమ్మ ఒడికి చేరే అవకాశం ఉందని ఆయన చెప్పారు.

# అధికారుల వైఖరి.. ప్రజల సమస్యలు!

**కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సామాన్యులు**

**ఫిర్యాదులు స్వీకరించినా పరిష్కారంలో జాప్యం**

**సమస్యలపై స్పందన కరువు.. హామీలకే పరిమితమైన చర్యలు**

**నేటిధాత్రి డెస్క్ :**
ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికార యంత్రాంగం.. సామాన్యులకు అందని దూరంలో ఉంటోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రజలు రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు పలుచోట్ల కనిపిస్తున్నాయి. ఒక సమస్యపై ఫిర్యాదు చేస్తే మరో అధికారి వద్దకు పంపడం.. దరఖాస్తు ఇచ్చినా నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేయడం వంటి కారణాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### దరఖాస్తులు.. దిక్కుతోచని పరిస్థితులు

భూములు, రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్తు, పింఛన్లు, రేషన్ తదితర సమస్యలపై ప్రజలు అధికారులను ఆశ్రయిస్తున్నారు. దరఖాస్తులు స్వీకరిస్తున్నప్పటికీ వాటి పరిష్కారానికి నిర్దిష్ట గడువు లేకపోవడంతో ప్రజలు మళ్లీ మళ్లీ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోందనే ఆరోపణలు ఉన్నాయి.





### సమస్య చెప్పినా.. పరిష్కారం ఎక్కడ?

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాల్సిన అధికారులు కొన్నిసార్లు సిబ్బంది కొరత, నిధుల లేమి, ఇతర శాఖల అనుమతులు వంటి కారణాలను చూపుతున్నారని ప్రజలు చెబుతున్నారు. దీంతో చిన్న సమస్యలు కూడా దీర్ఘకాలికంగా మారుతున్నాయని వాపోతున్నారు.

### కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

ఒక సమస్య పరిష్కారం కోసం ఒకే వ్యక్తి పలుమార్లు కార్యాలయానికి రావాల్సి వస్తోంది. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఈ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోంది. సంబంధిత అధికారి అందుబాటులో లేకపోతే మరో తేదీన రావాల్సి వస్తోందని పలువురు పేర్కొంటున్నారు.




### జవాబుదారీతనం ఎక్కడ?

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడం మాత్రమే కాకుండా వాటి పరిష్కారంపై అధికారులు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి దరఖాస్తును నమోదు చేసి, దాని పురోగతిని సంబంధిత వ్యక్తికి తెలియజేసే విధానం ఉంటే సమస్యలు కొంతవరకు తగ్గే అవకాశం ఉంది. నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై ఉన్నతాధికారులు పర్యవేక్షణ పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

### మారాల్సింది వైఖరే..

ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రతి వ్యక్తి తన సమస్యకు పరిష్కారం కోసం వస్తాడు. అతడిని ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి తిప్పకుండా.. సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమనే విషయాన్ని అధికారులు గుర్తించాలని పలువురు కోరుతున్నారు.

# కివి పండును తప్పనిసరిగా తినాల్సిందే..!

వర్షాకాలం అనేక రకాల రోగాలకు కారణమవుతుంది. ఈ సీజన్‌లో జాగ్రత్తగా లేకపోతే అనేక వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుంది. దగ్గు, జలుబు, జ్వరం ఈ సీజన్‌లో కామన్‌గా వస్తూనే ఉంటాయి. ఇక దోమలు కుట్టడం వల్ల చికెన్ గున్యా, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వస్తాయి. అలాగే కలుషిత ఆహారం తిన్నా, నీళ్లు తాగినా టైఫాయిడ్ వస్తుంది. సాధారణంగా చిన్నారులు లేదా పెద్దలు ఎవరికైనా సరే వర్షాకాలంలోనే ఎక్కువగా రోగాలు వస్తుంటాయి. అయితే ఈ సీజన్‌లో రోగాల నుంచి రక్షణ పొందేందుకు గాను అన్ని రకాల జాగ్రత్తలను పాటించాలి. ముఖ్యంగా ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. శుభ్రమైన ఆహారాన్నే తినాలి. తినే ముందు కచ్చితంగా చేతులను శుభ్రం చేసుకోవాలి. అలాగే దోమలు వ్యాపించకుండా నివారణ చర్యలు చేపట్టాలి. ఇక ఆహారంలో పోషకాలు ఉండేలా చూసుకోవాలి. ఈ క్రమంలోనే రోగ నిరోధక శక్తిని పెంచే కివీ వంటి పండ్లను తినాలి. దీని వల్ల అనేక లాభాలు కలుగుతాయి.

### సీజనల్ వ్యాధులకు చెక్..

వర్షాకాలంలో మనకు దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలు వస్తుంటాయి. ఇవి రాకుండా ఉండాలన్నా, వచ్చిన రోగాలు త్వరగా తగ్గాలన్నా మనకు రోగ నిరోధఖ శక్తి ఎక్కువగా ఉండాలి. కివీ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వీటిల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. నారింజ పండ్ల కన్నా కివి పండ్లలోనే విటమిన్ సి మనకు అధికంగా లభిస్తుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో శరీరం రోగాలు, ఇన్‌ఫెక్షన్లపై పోరాటం చేస్తుంది. రోజూ కివీ పండ్లను తినడం వల్ల శ్వాసకోశ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. ఇక వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. అజీర్తి, కడుపు ఉబ్బరం, ఫుడ్ పాయిజనింగ్ ఇబ్బందులకు గురి చేస్తాయి. ఇలాంటి సమస్యలు ఉన్నవారు కివి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది. కివి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగుల్లో ఆహారం లేదా మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది.

### డెంగీ నుంచి త్వరగా రికవరీ..

డెంగీ జ్వరం వచ్చిన వారు కివి పండ్లను తింటుంటే త్వరగా కోలుకుంటారు. డెంగీ వల్ల రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య పడిపోతుందన్న విషయం తెలిసిందే. అయితే కివి పండ్లను తింటుంటే తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి ప్లేట్‌లెట్స్ తయారు అయ్యేలా చేస్తాయి. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి వల్ల



మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఐరన్ వల్ల రక్తం తయారవడం మాత్రమే కాదు, ప్లేట్‌లెట్ల ఉత్పత్తి సైతం పెరుగుతుంది. కివి పండ్లలో ఉండే ఫోలేట్ ఎర్ర రక్త కణాల తయారీకి దోహదం చేస్తుంది. దీంతో ప్లేట్‌లెట్లు వృద్ధి చెందుతాయి. డెంగీ నుంచి త్వరగా కోలుకుంటారు. కివి పండ్లను యాంటీ ఆక్సిడెంట్లకు నిలయంగా చెప్పవచ్చు. ఈ పండ్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కణాలను రక్షిస్తాయి. ముఖ్యంగా ఈ పండ్లలో ఉండే పాలిఫినాల్స్ ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. అలాగే వర్షాకాలం సీజనల్‌గా వచ్చే వ్యాధులు తగ్గిపోతాయి.

### చర్మ సంరక్షణకు..

వర్షాకాలంలో వాతావరణంలో తేమ అధికంగా ఉంటుంది. దీని వల్ల అనేక రకాల చర్మ సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా ఫంగస్, వైరస్ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. కానీ కివి పండ్లను తింటే విటమిన్ సి లభిస్తుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో చర్మం సురక్షితంగా ఉంటుంది. చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు సైతం తొలగిపోతాయి. కివి పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. శరీరం ఇన్సులిన్ ను మరింత సమర్థవంతంగా వాడుకునేలా చేస్తాయి. దీంతో షుగర్ తగ్గి డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా కివి పండ్లను వర్షాకాలంలో తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# కుంకుమ పువ్వు కేవలం గర్భిణీలకే కాదు..
# అందరికీ ఎంతో మేలు చేస్తుంది..!



గర్భంతో ఉన్న మహిళలు కుంకుమ పువ్వును పాలలో కలిపి తాగాలని మన పెద్దలు చెబుతుంటారు. వైద్యులు కూడా ఇదే విషయాన్ని సూచిస్తుంటారు. కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగడం వల్ల గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలు ఆరోగ్యంగా పుడతారని వైద్యులు చెబుతుంటారు. అయితే కుంకుమ పువ్వు అనగానే కేవలం గర్భిణీలు మాత్రమే దీన్ని తీసుకోవాలని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. వాస్తవానికి కుంకుమ పువ్వును అందరూ తీసుకోవచ్చు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కుంకుమ పువ్వు రెక్కలు 2 తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు తాగవచ్చు. ఇలా కుంకుమ పువ్వుతో తయారు చేసే టీని తాగుతుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

### మానసిక సమస్యలకు..

కుంకుమ పువ్వు టీని సేవించడం వల్ల మన మెదడులో న్యూరో ట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తి పెరుగుతుంది. డోపమైన్, సెరొటోనిన్‌లు అధికంగా ఉత్పత్తి అవుతాయి. వీటిని మూడ్‌ను నియంత్రించే సమ్మేళనాలుగా చెబుతుంటారు. అందువల్ల కుంకుమ పువ్వుతో తయారు చేసే టీ ని తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. కుంకుమ పువ్వులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా క్రోసిన్, క్రోసెటిన్, సఫ్రనాల్, కాంప్‌ఫెరాల్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులను తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్, నాడీ సంబంధ వ్యాధుల వంటి ప్రాణాంతక రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### గుండె ఆరోగ్యానికి..

కుంకుమ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా ఈ టీని సేవిస్తుంటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. శరీరంలో క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా పెద్దపేగు, బ్రెస్ట్, లంగ్, ప్రోస్టేట్, బోన్ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. ఈ విషయాన్ని సైంటిస్టులు తమ అధ్యయనాల ద్వారా నిరూపించారు. కుంకుమ పువ్వు టీని రోజూ తాగడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. కుంకుమ పువ్వుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు కణాలను రక్షిస్తాయి. దీంతో మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే అల్జీమర్స్ రాకుండా అడ్డుకోవచ్చు.

### మహిళల సమస్యలకు..

మహిళలకు నెలసరి సమయంలో అనేక రకాల సమస్యలు వస్తుంటాయి. అలాంటి వారు కుంకుమ పువ్వు టీని సేవిస్తుంటే ఫలితం ఉంటుంతి. దీంతో వారికి ఉండే చిరాకు, తలనొప్పి, ఆహారంపై యావ, నొప్పులు వంటి సమస్యలు తగ్గిపోతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం కుంకుమ పువ్వు టీని తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కుంకుమ పువ్వు టీని తప్పకుండా తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కుంకుమ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. కంటి చూపును పెంచుతాయి. కళ్ల సమస్యలు ఉన్నవారు కుంకుమ పువ్వు టీని తాగుతుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఇలా కుంకుమ పువ్వుతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

# దానిమ్మ పండ్లను తినడం మరిచిపోకండి..



## ఎన్నో లాభాలను పొందవచ్చు..!

దానిమ్మ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చూసేందుకు ఎరుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా ఈ పండ్లు కనిపిస్తుంటాయి. దానిమ్మ పండ్లను తినేందుకు చాలా మంది ఇష్టం చూపిస్తుంటారు. ఈ పండ్లతో జ్యూస్ తయారు చేసి కూడా తాగుతుంటారు. దానిమ్మ పండ్లను ఈ సీజన్‌లో రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఒక కప్పు దానిమ్మ గింజలను తింటే సుమారుగా 144 క్యాలరీల శక్తి లభిస్తుంది. 32 గ్రాముల పిండి పదార్థాలు, 7 గ్రాముల ఫైబర్, 3 గ్రాముల ప్రోటీన్లు, 2 గ్రాముల కొవ్వు, అధిక మోతాదులో విటమిన్ సి, కె, బి9, పొటాషియం, మాంగనీస్, కాపర్, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి పోషకాలు లభిస్తాయి. దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

### యాంటీ ఆక్సిడెంట్లు అధికం..

యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లలో దానిమ్మ పండ్లు ఒకటని చెప్పవచ్చు. ఈ పండ్లలో ప్యూనికాలాజిన్స్, ఆంథోసయనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అందువల్లే ఈ పండ్లు ఎరుపు రంగులో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా రక్షిస్తాయి. దీని వల్ల వయస్సు వెనక్కి మళ్లుతుంది. చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే నాడీ సంబంధ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ జ్యూస్‌ను తాగితే ఇంకా ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

### గుండె ఆరోగ్యానికి..

దానిమ్మ పండ్లలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఎంతటి వాపులను అయినా సరే ఈ పండ్లు తగ్గిస్తాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా కూడా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. అలాగే ఇన్‌ఫ్లామేటరీ బౌల్ డిసీజ్ (ఐబీడీ) సమస్యకు పరిష్కారం లభిస్తుంది. మెటబాలిక్ వ్యాధుల నుంచి సైతం బయట పడవచ్చు. దానిమ్మ పండ్లను తినడం వల్ల మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్తగా ఉండవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది.

### క్యాన్సర్ రాదు..

దానిమ్మ పండ్లలో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం దానిమ్మ పండ్లను రోజూ తింటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల జీర్ణ వ్యవస్థకు సైతం మేలు జరుగుతుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దానిమ్మ పండ్లను తింటే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్‌గా ఉంటారు. ముఖ్యంగా చిన్నారులకు ఈ పండ్లను తినిపిస్తే వారి తెలివితేటలు పెరుగుతాయి. చదువుల్లో రాణిస్తారు. ఈ పండ్లను తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఈ పండ్లను తింటుంటే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే ప్లేట్‌లెట్లను పెంచడంలోనూ దానిమ్మ ఎంతగానో సహాయం చేస్తుంది. కనుక ఈ పండ్లను ఈ సీజన్‌లో తినడం మరిచిపోకండి. లేదంటే అనేక లాభాలను కోల్పోతారు.

# డార్క్ చాకొలెట్లను తరచూ తింటే
# ఇన్ని లాభాలు కలుగుతాయా..



చాకొలెట్లలో అనేక రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. వీటిని చిన్నారుల నుంచి పెద్దల వరకు చాలా మంది ఇష్టంగానే తింటుంటారు. అయితే అన్ని చాకొలెట్లూ ఆరోగ్యకరం కాదు. కానీ డార్క్ చాకొలెట్లు మాత్రం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాకొలెట్లలో కొకొవా అధికంగా ఉంటుంది. కనుక అలాంటి చాకొలెట్లను తింటే ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు. డార్క్ చాకొలెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటి వల్లే ఈ చాకొలెట్లు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ చాకొలెట్లలో ఫ్లేవనాల్స్ ఉంటాయి. ఇది ఒక రకమైన ఫ్లేవనాయిడ్స్ జాబితాకు చెందుతుంది. అలాగే వీటిలో పాలిఫినాల్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి.

### గుండె ఆరోగ్యానికి..

డార్క్ చాకొలెట్లలో అనేక ఆర్గానిక్ సమ్మేళనాలు ఉంటాయి. సాధారణంగా మనకు. ఇవన్నీ బెర్రీ జాతులకు చెందిన పండ్లలో అధికంగా లభిస్తాయి. కానీ డార్క్ చాకొలెట్లను తినడం వల్ల కూడా యాంటీ ఆక్సిడెంట్లను అధికంగా పొందవచ్చు. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే శరీరంలో ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. గుండె జబ్బులు, పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. డార్క్ చాకొలెట్లలో అధికంగా ఉండే ఫ్లేవనాల్స్ మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది రక్త నాళాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఫలితంగా బీపీ తగ్గుతుంది. బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా ఉంటాయి. కనుక హైబీపీ ఉన్నవారు డార్క్ చాకొలెట్లను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

### డయాబెటిస్ నియంత్రణకు..

డార్క్ చాకొలెట్లలో ఉండే పాలిఫినాల్స్ మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్త పడవచ్చు. డార్క్ చాకొలెట్లు తియ్యగా ఉంటాయి. కానీ తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే షుగర్ లెవల్స్ అంతగా పెరగవు. పైగా ఈ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా నిరభ్యంతరంగా డార్క్ చాకొలెట్లను తినవచ్చు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదు.

### మెదడు యాక్టివ్‌నెస్ కోసం..

డార్క్ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ మెదడుకు రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. యాక్టివ్‌గా మారుతుంది. అప్రమత్తత పెరుగుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చు. చిన్నారులకు డార్క్ చాకొలెట్లను తరచూ ఇస్తుంటే వారి మెదడు చురుగ్గా పనిచేస్తుంది. చదువుల్లోనూ రాణిస్తారు. అయితే డార్క్ చాకొలెట్లను మాత్రమే ఇవ్వాలి. చక్కెర అధికంగా ఉండే సాధారణ చాకొలెట్లను ఇవ్వకూడదు. ఇక డార్క్ చాకొలెట్లను తినడం వల్ల మన శరీరంలో ఎండార్ఫిన్లు రిలీజ్ అవుతాయి. ఇవి ఫీల్ గుడ్ హార్మోన్ల జాబితాకు చెందుతాయి. కనుక మన మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్ర లేమి నుంచి బయట పడవచ్చు. ఇలా డార్క్ చాకొలెట్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.
ఓ పాఠకురాలు

కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల



ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

# గోధుమ పిండికి ఇవి కలిపితే
# టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.







# Power woes heat up for the Congress government!

## • Political battle over power plants!

- Plants running out of steam... immense pressure on the grid!
- Farmers in tears over power woes...
- 'Power' crisis flares up again in Telangana...
- Shutdown of power plants
- Crops withering away
- Outrage mounting among farmers
- Lack of planning pushing the grid to the brink!
- Inferior quality coal issues... GENCO suffers losses worth thousands of crores...
- Who is responsible for this?
- Talk of free electricity... yet a crisis of power woes on the ground!
- Farmers caught between election promises and ground realities!



**NetiDhathri, Hyderabad :**
The issue of power supply in Telangana is once again stirring up a political storm. A crisis at key thermal power stations in the state and unscheduled power cuts have led to a war of words between the ruling Congress and the opposition BRS. While the government claims to provide 24-hour free electricity, the opposition lashes out, alleging that farmers are not receiving even six hours of power. Against this backdrop, the BRS party has deployed six special teams to inspect the thermal plants, instantly raising the political temperature in the state. Analysts believe the primary cause of the current difficulties is that power generation is failing to keep pace with the significant rise in daily electricity consumption across the state. A severe coal shortage is plaguing key thermal power stations in Telangana. Opposi tion parties allege that approximately five power plants have already shut down completely due to a lack of reserves. Criticism is mounting that the Congress government is failing to manage the power sector effectively; consequently, despite having the capacity for generation, the electricity supplied is insufficient to meet demand. Allegations have also surfaced that the supply of low-quality (third-grade) coal—even from available stocks—is imposing an additional financial burden on the plants.

BRS Working President K. Taraka Rama Rao (KTR) launched a scathing attack on the Congress government. He recalled that when the KCR government stepped down in 2023, it handed over a state with a surplus power capacity of 19,000 megawatts. "This is not an El Niño effect; it is simply the incompe tence of the Congress government. Nearly 40 lakh metric tonnes of coal have gone missing from Singareni Collieries, involving a massive scam worth $^{1}$ 1,600 crore. There has been no response from the Central government despite complaints being lodged. To ascertain the ground realities, our party is dispatching six 'fact-finding' committees to the thermal plants and the Singareni headquarters," he stated. Meanwhile, former Minister Harish Rao demanded the disclosure of power supply logbooks, questioning why the government is afraid if it is truly providing 24-hour electricity. BJP MP Etela Rajender also lashed out, stating that farmers are not even receiving a proper eight-hour power supply.

### Government's Counter: Proactive Plans in Place

The ruling Congress party has reacted strongly to criticisms from the opposition. They attribute current technical issues to outstanding electricity dues and incomplete power plant projects from the previous administration's tenure. To meet rising demand and prevent power shortages for the public and the industrial sector, the government has directed DISCOMs to procure additional power through proactive planning. Chief Minister Revanth Reddy and concerned ministers are conducting high-level reviews to ensure continuous coordination among DISCOMs, power generation companies, and coal supply agencies.

Providing quality electricity to the agricultural sector is crucial for the state. Regardless of political allegations and challenges, the government bears the responsibility of ensuring that farmers and the general public do not face hardships due to power cuts at the ground level. Experts warn that the power crisis could worsen in the coming days if coal stocks at power plants are not rapidly replenished and technical glitches are not rectified.

### Coal Shortage and Plant Shutdowns

The power crisis in the state is intensifying by the day. While electricity demand is surging due to the El Niño effect and sweltering heat, thermal power plants—which need to ramp up generation to meet this demand—are struggling due to a shortage of coal. The complete halt of power generation at three major thermal power stations and two hydroelectric units in the state over just the past week is a cause for concern. Experts attribute these shutdowns to the depletion of quality coal stocks and technical glitches. The prestigious 4,000 MW Yadadri Thermal Power Station is currently grappling with a severe coal shortage; the use of low-grade coal (G-13, G-14) supplied by Singareni caused technical issues in two key units, leading to a stoppage in production. Field reports indicate that the plant's output has plummeted from its 4,000 MW capacity to a mere 400 MW. It is not just Yadadri; the situation at other major plants in the state is equally dire. A 270 MW unit at the Bhadradri Thermal Power Station (BTPS) has completely shut down due to maintenance issues and a lack of coal reserves. Furthermore, a drop in coal production at the Manuguru and Palvancha (KTPS) facilities, as well as at the Bhupalpally open-cast mines, is severely disrupting power generation at the associated thermal plants.

The issue of these plant shutdowns has sparked an intense political battle between the BRS and the Congress parties. BRS Working President KTR lashed out, alleging that while high-quality coal from Singareni Collieries (SCCL) is being transported to other states, inferior quality coal is being supplied to power plants within Telangana. He stated that this dire situation arose because Singareni owes approximately $^{1}$ 52,000 crore to Genco, and noted that protests were held at power plants to bring these facts to light. Officials revealed key details during a high-level review meeting chaired by Chief Minister Revanth Reddy. The Congress government is countering by pointing out that the Yadadri plant was built with technology designed to run exclusively on 'G9 grade' coal—a grade not available from Singareni—a fact the previous BRS government had overlooked. The government clarified that the transportation cost burden has reached $^{1}$ 40,000 crore because the plant was constructed far from coal mines for political reasons. Recognizing the gravity of the situation, CM Revanth Reddy and Deputy CM Bhatti Vikramarka issued crucial directives to the Energy Department. They emphasized the need to urgently import high-quality coal from Mahanadi Coalfields and Coal India, rather than relying solely on Singareni. Officials were ordered to ensure the Yadadri plant operates at full capacity before the Dussehra festival and to put a stop to unscheduled power cuts across the state.

### Operational Lapses

Opposition parties and industry circles point out that the severe power shortage currently facing Telangana is not solely due to coal scarcity or climate change; rather, the primary causes are a lack of advance planning and operational failures within the government machinery. Technical experts cite the following reasons: although the state possesses a power generation capacity exceeding 19,500 megawatts, only 44 percent of the thermal plant capacity is being utilized. There is widespread criticism that the remaining 56 percent of plant capacity remains idle due to the failure to procure coal on time and various operational shortcomings. Units at major thermal stations, as well as hydroelectric plants like Srisailam (Unit-4), Nagarjunasagar (Unit-3), and Nizamsagar, are shutting down one after another due to technical faults. Allegations have been raised that Genco failed to prevent these plant shutdowns precisely when electricity demand was peaking. Power grid stability is being compromised because critical components at substations—such as voltage regulators, rectifiers, and filters—are not being repaired in a timely manner. Officials internally acknowledge that this situation is necessitating unscheduled power cuts for industries. Instead of taking proactive measures to boost production at their own plants, authorities are spending heavily to purchase electricity at premium rates from power exchanges. This is imposing an additional financial burden on the DISCOMs and the state exchequer. These unscheduled power cuts have severely impacted industries; entrepreneurs are expressing concern that machinery in boiler-based and plastic industries is being damaged and raw materials are going to waste.

### Substandard Coal

Thermal power plants in Telangana are grappling with serious technical challenges stemming not only from coal shortages but also from the poor quality of the supplied coal. Data indicates that the supply of substandard coal from Singareni Collieries is compromising plant efficiency and leading to a massive waste of public funds. Opposition parties allege that the supply of low-calorific coal—instead of the specified grade required under regulations—has resulted in a loss of power generation worth $^{1}$ 2,900 crore. 'G-9' grade coal is essential for the smooth operation of the prestigious Yadadri Power Plant (YTPS); however, since Singareni lacks blocks producing this specific grade, the plant is unable to operate at full capacity. The use of low-quality coal is also causing damage to boiler components within the plants. The Plant Load Factor (PLF) is declining because the plants cannot operate at full capacity due to the high ash content in the coal. Genco had previously alleged that Singareni was supplying inferior quality coal to Telangana's power plants while diverting high-quality coal to power utilities in other states. BRS leaders are lashing out, claiming that the failure to supply quality coal—and the resulting disarray in the power sector—stems from the Congress government allowing Genco's outstanding dues to Singareni to accumulate to nearly $^{1}$ 52,000 crore. Conversely, the government counters that the transportation costs ballooned to $^{1}$ 40,000 crore because the previous BRS administration constructed the Yadadri plant far from the pitheads (coal mines) for political gain, without properly assessing coal availability. CM Revanth Reddy has personally stepped in to address the situation; he has ordered the urgent procurement of high-quality coal from Mahanadi Coalfields (MCL) and Coal India—rather than relying solely on Singareni—to ensure the plants operate at full capacity by Dasara.

### Farmers' Plight

Regardless of the political challe nges and counter-challenges regarding power plant closures and coal shortages in the state, farmers on the ground are grappling with a severe power crisis. At the critical juncture when the Kharif (monsoon) crops are nearing harvest, unscheduled power cuts and voltage fluctuatio ns are causing immense anxiety among the farming community. Farmers lament that, let alone the promise of 24-hour free electricity, they are not even receiving the 6 to 8 hours of continuous daytime power needed to irrigate their crops. Water is crucial when paddy crops reach the panicle initiation stage; however, due to power outages, motors fail to operate, leaving farmers unable to pump water from tanks and wells to their fields, causing crops to wither right before their eyes. The situation is unpredictable, with no certainty regarding when power will be available or cut off. Compounding this issue, severe low-voltage problems frequently cause starters to explode and well motors to burn out as soon as the power returns. With motor rewinding costs ranging from $^{1}$ 3,000 to $^{1}$ 5,000 per unit, farmers are falling into debt. Due to the lack of adequate daytime power, farmers are forced to forgo sleep and head to their fields during the dead of night to utilize the 3 or 4 hours of electricity supplied then. Incidents of farmers losing their lives to bites from venomous creatures like snakes and scor pions while working in the dark are causing alarm in rural areas. Farmers across the state are expressing outrage over the erratic power supply. In various parts of the erstwhile Nalgonda, Karimn agar, Nizamabad, and Warangal districts, farmers are laying siege to local electrical substations. Carrying burnt-out motors, they are staging protests and road blockades to demand a reliable 24-hour power supply. Farmers are furious that, despite repeatedly approaching officials, they are merely told that the load shedding is being mandated from higher authorities.

While the Congress party claims the power sector was misman aged during the BRS regime, the BRS alleges that the current power crisis is a result of Congress's incompetence. Amidst this polit ical tussle, criticism is mounting that neither the ruling party nor the opposition is concerned about the plight of farmers whose crops are withering in the fields. If the government does not respond immediately—even by purchasing power from the open market to ensure a quality supply—the entire Vanakalam (monsoon) crop season risks being ruined.

### Adverse Impact on the Congress Government

The prevailing power crisis and unannounced power cuts in the state are having a severe negative impact on the ruling Congress government, both politically and administratively. This issue has not only become a potent weapon for the opposition but is also fueling public resentment against the government. Farmers are expressing anger that the Congress, which promised 24-hour free electricity during the elections, is currently unable to provide even six hours of uninterrupted power. With crops withering, the siege of electrical substations and road blockades across the state has become a major headache for the government. Although 200 units of free electricity are being provided under the 'Gruha Jyothi' scheme, frequent power cuts are causing growing dissatisfaction among the general public. Seeking to capitalize on this crisis, the opposition BRS has constituted six 'fact-finding' committees to visit thermal power plants and Singareni offices; this move is likely to effectively highlight the government's failures to the public. Allegations by the BRS regarding missing coal at Singareni—hinting at a potential $^{1}$ 1,600 crore scam—is damaging the government's reputation. Meanwhile, the BJP has also called for grassroots protests, demanding that the government stop blaming the previous administration and immediately ensure power supply to farmers. With production at its own plants dropping due to a coal shortage, the government is purchasing electricity from the 'power exchange' at premium rates to prevent a grid collapse. This is imposing an additional financial burden on the already debt-ridden state exchequer and the DISCOMs. Criticisms regarding a lack of coordination between the Electricity Department and Singareni Collieries in managing the power sector are raising questions about the government's administra tive competence. Although the government officially maintains that there are no power cuts, the fact that even some Congress MLAs (such as Narayankhed MLA Sanjeeva Reddy) have openly admitted to a severe power crisis on the ground—and acknowledged that this has become ammunition for the opposition—has left the government in a vulnerable position.

Overall, the sooner the Congress government brings this power crisis under control, the better. Given that CM Revanth Reddy has directed that power plants be brought to full operational capacity before the Dussehra festival, any failure to improve power supply in the coming days could significantly impact the Congress party's prospects in the upcoming local body elections.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999